


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 101 | బుధవారం 14 - 5 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 101 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 14 WEDNESDAY MAY 2025 PAGES : 8 Rs :2-00

# మన ఖజానా పెరగాలి

## అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి: రాష్ట్ర ఆర్థిక వనరులను గణనీయంగా పెంచేందుకు పటిష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. నేడు సచివాలయంలో ఆదాయార్జన శాఖలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, గత మూడు దశాబ్దాల ఆదాయ సరళిని లోతుగా అధ్యయనం చేసి, భవిష్యత్తుకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.1,34,208 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించినట్లు సీఎం తెలిపారు.పన్ను ఎగవేతలను సమర్థవంతంగా అరికట్టేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, కృత్రిమ మేధను (ఏఐ) వినియోగించుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అన్ని శాఖల సమాచారంతో 'డేటా లేక్' ఏర్పాటు చేయాలని, ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. దీని ద్వారా పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, ఎగవేతలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. బంగారం కొనుగోళ్లలో రాష్ట్రం ముందున్నప్పటికీ, పన్నుల రూపంలో ఆశించిన ఆదాయం రాకపోవడంపై దృష్టి సారించాలని సూచించారు.అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనం విక్రయాలకు, దాని విలువ నిర్ధారణకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. వేల కోట్ల విలువైన ఎర్రచందనం రాష్ట్రానికి ఒక వరం లాంటిదని, దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఖజానాకు భారీ ఆదాయం సమకూర్చుకోవచ్చని అన్నారు. కమిటీ ద్వారా ఎర్రచందనం నిల్వలు, వాటి విలువపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం రవాణాను కఠినంగా నియంత్రించాలని, మద్యం సరఫరా నుంచి అమ్మకాల వరకు పూర్తి పారదర్శకత ఉండేలా రియల్ టైమ్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ ఆదాయం ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే తక్కువగా ఉండటంపై దృష్టి సారించి, ఆదాయ మార్గాలను అన్వేషించాలని కోరారు. నూతన ఎక్సైజ్ విధానం సత్ఫలితాలనిస్తున్నా, మరింత మెరుగుపడాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మే 11 నాటికి కేంద్రం నుంచి రూ.12,717 కోట్లు మాత్రమే వచ్చాయని, ఇది గత ఏడాదితో పోలిస్తే 26 శాతం తక్కువని అధికారులు సీఎంకు వివరించారు. ఆదాయార్జన శాఖలన్నీ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించి, రాష్ట్ర ఆర్థిక స్వావలంబనకు కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## తిరుమలలో ఎల్లుండి నుంచి వీఐపీ సిఫారసు లేఖలు స్వీకరిస్తాం: మంత్రి ఆనం



తిరుమల: తిరుమలలో ఎల్లుండి (గురువారం) నుంచి వీఐపీ సిఫారసు లేఖలు స్వీకరిస్తామని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. తెలుగు రాష్ట్రాల ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలపై ఎల్లుండి నుంచి బ్రేక్ దర్శనాలు ఉంటాయని చెప్పారు.మే 1 నుంచి జులై 15 వరకు సిఫారసు లేఖల బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు గతంలో తితిదే ప్రకటించింది. ప్రజాప్రతినిధులు, తితిదే బోర్డు సభ్యుల సిఫార్సు లేఖలు చెల్లవని వెల్లడించింది. ప్రోటోకాల్ వీఐపీలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు ఉంటాయని చెప్పింది. వేసవి సెలవుల దృష్ట్యా తితిదే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలి పింది. ఆ గడువును తగ్గించి మే 15 నుంచి ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరి స్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

## ల్యాండ్ రికార్డ్ డిజిటలైజేషన్ పై రెండు రోజుల వర్క్ షాప్



గుంటూరు,: గుంటూరు జాతీయస్థాయిలో జరుగుతున్న కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ వర్క్ షాప్ ఈసారి గుంటూరు కేంద్రంగా జరగబోతు ంది. గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రయత్నం కారణంగా ఈ వర్క్ షాప్ రెండు రోజులు పాటు గుంటూరులో జరగబోతుంది.దేశంలోని ప్రతీ పౌరుడికి ఆధునిక సాంకేతికతతో కూడిన భూ రికార్డులను అందించడమే చేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుంది. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ ఆధునీకీకరణ కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా ఉద్దేశించి కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ రెండు రోజుల వర్క్ షాప్ ను ప్రజల ముందుకు తీసుకురానుంది. కాగా గ్రామీణ అభివృద్ధి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ గారు తీసుకున్న ప్రత్యేక చొరవతో గుంటూరులో చేపడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాగా గుంటూరులోని స్థానిక ఐటిసి వెల్కమ్ హోటల్లో మే నెల 15, 16వ తేదీల్లో ఈ వర్క్ షాప్ ను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమా నికి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ , ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ , ఏపీ రెవెన్యూ ప్రత్యేక ప్రధాన సెక్రటరీ శ్రీమతి జయలక్ష్మి , కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సెక్రటరీ మనోజ్ జోషి అలాగే వివిధ రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఇతర అదనపు సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, డైరెక్టర్లు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

# ఆ త్యాగానికి వెలకట్టలేం

## చంద్రబాబు ప్రభుత్వానికి జగన్ కృతజ్ఞతలు



అమరావతి: జమ్మూ కాశ్మీర్‌లో పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో వీర మరణం పొందిన భారత ఆర్మీ జవాన్ అగ్నివీర్ మురళీ నాయక్ కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరామర్శించారు. ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.ఈ మధ్యాహ్నం బెంగళూరు నుంచి రోడ్డు మార్గంలో నేరుగా శ్రీసత్యసాయి పుట్టపర్తి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండా చేరుకున్నారు వైఎస్ జగన్. అనంతరం అనంతపురం, సత్యసాయి జిల్లాలకు చెందిన పార్టీ సీనియర్ నాయకులతో కలిసి అమర జవాన్ మురళీ నాయక్ ఇంటికి వెళ్లారు. ఆయన తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరామ్‌నాయక్‌ను పరామర్శించారు. మురళీ నాయక్ చిత్రపటానికి నివాళి అర్పించారు.జగన్ వెంట మాజీ మంత్రి మాజీ మంత్రులు ఉష శ్రీచరణ్, శైలజానాథ్, లోక్‌సభ మాజీ సభ్యుడు గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి సహా పలువురు పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.జగన్‌ను చూసిన ఆ వీర జవాన్ తల్లిదండ్రులు దుఖాన్ని ఆపుకోలేకపోయారు. కన్నీరుమున్నీరు అయ్యారు. జగన్ వారిని ఓదార్చారు. ధైర్యం చెప్పారు. పార్టీ ఆ కుటుంబానికి అండగా నిలుస్తుందని చెప్పారు. దేశం కోసం ప్రాణలను అర్పించిన వీర జవాన్ మురళీనాయక్ త్యాగానికి వెల కట్టలేమని పేర్కొన్నారు. పార్టీ తరపున 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడారు. దేశం కోసం పోరాడుతూ తన ప్రాణ త్యాగం చేశారని, లక్షలాదిమందికి స్ఫూర్తినిచ్చారని అన్నారు. తాను కన్ను మూస్తూ ఎంతోమంది అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు రక్షణగా ఇచ్చారని చెప్పారు. దేశం కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా సమర్పించాడని పేర్కొన్నారు.ఆయన చేసిన త్యాగానికి రాష్ట్ర ప్రజలంతా ఎప్పటికీ రుణపడి ఉంటారని జగన్ అన్నారు. దేశం కోసం పోరాడుతూ ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబానికి 50 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇచ్చే సంప్రదాయానికి గతంలో తమ ప్రభుత్వం మొదలుపెట్టిందని గుర్తు చేశారు. దాన్ని కొనసాగిస్తూ ఈ ప్రభుత్వం కూడా మురళీ నాయక్ కుటుంబానికి 50 లక్షల రూపాయల సహాయం ఇవ్వాలని నిర్ణయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ తరపున మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉంటామని జగన్ చెప్పారు. వైఎస్సార్‌సీపీ నుంచి 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని పేర్కొన్నారు. పార్టీ నుంచి ఈ కుటుంబానికి అందరం తోడుగా ఉంటామని చెప్పారు.

## కూటమి ప్రభుత్వానికి హనీమూన్ పూర్తయింది: గిడుగు రుద్రరాజు



అమరావతి: ఏపీలోని కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ నేత, సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు విమర్శలు గుప్పించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం చంద్రబాబు ఘోరంగా విఫలమయ్యారని మండిపడ్డారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే ఇచ్చిన వాగ్దానాలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అమలు చేసే పరిస్థితి కనిపించడం లేదని ఆయన అన్నారు.అమరావతిలో మళ్లీ భూసేకరణకు కూటమి ప్రభు త్వం సిద్ధమవుతోందని... దీనికి తాము పూర్తిగా వ్యతిరేకమని రుద్రరాజు తెలిపారు. అమరావతి పేరుతో రియలెస్టేట్ వ్యాపారం చేస్తున్నారని దుయ్యబట్టారు. అమరావతికి 7 వేల ఎకరాల స్థలం సరిపోతుందని... మరో సారి భూసేకరణ ఎందుకని ప్రశ్నించారు.

# రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి: మంత్రి నారా లోకేశ్

## పరిశ్రమలకు రెడ్ కార్పెట్... ప్రతి సంస్థకు ఒక నోడల్ అధికారి

## నారా లోకేశ్ వినూత్న నిర్ణయం: వచ్చే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు



అమరావతి: రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చేందుకు ఏపీ ప్రభుత్వం నడుం బిగించింది. నూతన పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తున్న సంస్థలకు సత్వర అనుమతులు, పూర్తిస్థాయి సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికా రులను ఆదేశించారు. రాష్ట్రంలో రూ.91,839 కోట్ల పెట్టుబడితో, 1,41,407 ఉద్యోగాలను కల్పించేందుకు సుమారు 91 దిగ్గజ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. ఆ కంపెనీలకు అవసరమైన చేయూత అందించడంపై ఇవాళ అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఉండవల్లిలోని తన నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి లోకేశ్, రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్న ప్రతి పెద్ద కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని స్పష్టం చేశారు. దీనివల్ల అనుమతుల ప్రక్రియ వేగవంతమై, సంస్థలు త్వరితగతిన కార్యకలా పాలు ప్రారంభించేందుకు వీలవుతుందని తెలి పారు. రాబోయే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. విశాఖపట్నం నగరాన్ని అత్యాధునిక ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఐటీ కంపెనీలకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.పౌరసేవలను మరింత సులభతరం చేసే దిశగా, 'మన మిత్ర' యాప్‌లో అందుబాటులో ఉన్న 317 సేవలను నెలాఖరు నాటికి 400కు పెంచాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ధృవపత్రాలకు బ్లాక్‌చెయిన్, క్యూఆర్ కోడ్ సాంకేతికత జోడించాలని, పన్నుల బకాయిల వివరాలను వాట్సాప్ ద్వారా తెలిపేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్టీజీఎస్‌లో డేటా పాయింట్లు, కేపీఐలను ఇంటిగ్రేట్ చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమాచారాన్ని రియల్ టైమ్‌లో పొందుపరచాలన్నారు. వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించే వ్యవస్థను పటిష్టం చేయాలని, విశాఖలో జూన్ 9, 10 తేదీల్లో జరిగే ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కోరారు.వివిధ ప్రభుత్వ శాఖల సమాచారాన్ని ఏకీకృతం చేసి, కృత్రిమ మేధ (ఏఐ) జోడించి ఒకే వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తేవాలని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను సరళతరం చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వానికి సంబంధించిన అన్ని జీవోలు, యాప్‌లను ఒకే వేదికపైకి తెచ్చి, ప్రజల కు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ప్రత్యేక కార్యదర్శి బి.సుందర్, ఈడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ పాల్గొన్నారు.



## మా సైనికులు 11 మంది చనిపోయారు: పాక్

న్యూఢిల్లీ : భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో తనకు జరిగిన నష్టాలను పాక్ మెల్లగా వెల్లడిస్తోంది. తాజాగా 11 మంది సైనికులు మరణించగా.. మరో 78 మంది తీవ్రంగా గాయపడ్డారని తెలియజేసింది.ఇక పాకిస్థాన్ వాయుసేనకు చెందిన ఐదుగురు సిబ్బంది మృతి చెందారని.. వీరిలో స్క్వాడ్రన్ లీడర్ ఉస్మాన్ యూసఫ్ కూడా ఉన్నట్లు తెలిపింది. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో 40 మంది పౌరులు చనిపోగా.. 121 మంది గాయపడినట్లు పేర్కొంది. ఈమేరకు ఆ దేశ సైన్యానికి చెందిన డీజీ ఐఎస్‌పీఆర్ ఓ ప్రకటనలో వెల్లడించింది.నిన్న కూడా పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరీ.. తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. "భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైంది" అని వెల్లడించారు. అయితే, ఆ నష్టం ఏ స్థాయిలో ఉందనే విషయంపై పూర్తి వివరాలను ఆయన బయటపెట్టలేదు.మరోవైపు భారత వాయుసేనకు చెందిన ఎయిర్ మార్షల్ ఏకే భారతి ఇటీవల మీడియా బ్రీఫింగ్స్‌లో మాట్లాడుతూ తాము పాక్ యుద్ధ విమానాలను కూల్చేసినట్లు ధ్రువీకరించారు. అయితే.. ఆ శకలాలు పాకిస్థాన్‌లోనే పడిపోయినట్లు చెప్పారు. కూలిపోయిన విమానం పాక్‌కు చెందిన మిరాజ్ కావచ్చని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు.

# ఎడిటోరియల్

## డీలిమిటేషన్‌కు జీడీపీని పరిగణలోకి తీసుకోరా?

డీలిమిటేషన్ అనేది శాసన వ్యవస్థ నియోజకవర్గాల సరిహద్దులను పునర్నిర్ధారించే ప్రక్రియ. ఈ ప్రక్రియ పార్లమెంట్‌లో "ఉత్తర, దక్షిణ భారత రాష్ట్రాల ప్రాతినిధ్యం", జనాభా, జీడీపీ వాటాల చర్చకు దారి తీసింది. 2026 తర్వాత పునర్విభజన జరుగుతుంది. జనాభా నియం త్రణలో విజయం సాధించిన తమకు స్థానాలు, నిధులు తగ్గుతాయనేది దక్షిణాది రాష్ట్రాల ఆందోళన.జీడీపీలో 35%తో గణనీయమైన వాటా కలిగివున్నప్పటికీ, 18% జనాభాతో ప్రాతినిధ్యం కోల్పోతామనే భయం ప్రాంతీయ ఉద్రిక్తతలకు దారి తీస్తోంది. జనాభాను అభివృద్ధి ప్రమాణాలతో సమతుల్యం చేయాలని రాజకీయ నాయకులు వాదిస్తున్నారు. సమగ్రతను కాపాడుతూ, భారత ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే విధంగా డీలిమిటేషన్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది.నియోజకవర్గాల పునర్విభజన నిర్ణయం పక్షపాత ఆరోపణలు ఎదుర్కొంటున్నది, ముఖ్యంగా జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్న ఉత్తర భారత రాష్ట్రాలకు అనుకూలంగా ఉందని విమర్శలు ఉన్నాయి. ఎందుకంటే ఇది వారి లోక్‌సభ స్థానాలను తగ్గించే ప్రమాదం ఉందిని వాదిస్తున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఈ విషయంలో 1971 జనాభా లెక్కల ఆధారంగా 30 సంవత్సరాల పాటు ప్రాతినిధ్యాన్ని కొనసాగించాలని కోరారు. ఉత్తర-దక్షిణ విభజన%డ% రాజకీయ వ్యతిరేకత, డీఎంకే, ఏఐడీఎంకే, బీఆర్ఎస్ వంటి పార్టీలు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు వ్యతి రేకంగా రాజకీయ నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఎందుకంటే ఉత్తర భారతదేశం ప్రాధాన్యత మరింత పెరిగే అవకాశం ఉందని దక్షిణ రాష్ట్రాలు భయపడుతున్నాయి.రాజకీయ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ రాజకీయ పార్టీలకు అనుకూలంగా మారే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గెరీమాండరింగ్ వంటి చర్యలు న్యాయమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించే అవకాశం ఉంది. అంతేకాకుండా, కొన్ని ప్రాంతాల్లో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) తగిన ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల రిజర్వేషన్లలో అసమతుల్యతలు ఏర్పడే అవకాశం ఉందని వాదనలు వినిపిస్తున్నాయి. ఈ పునర్విభజన ప్రభావం కేవలం రాజకీయ ప్రాతినిధ్యానికే పరిమితం కాదు, ఇది కేంద్రం నుండి రాష్ట్రాలకు నిధుల కేటాయింపును కూడా ప్రభావితం చేస్తుంది. ఈ నేపథ్యంలో, పునర్విభజన ప్రక్రియ మరింత పారదర్శకంగా, సమ న్యాయం చేకూర్చే విధంగా ఉండాలని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా కోరుతున్నాయి.నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ రాజకీయ పార్టీలకు అనుకూలంగా మారే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గెరీమాండరింగ్ వంటి చర్యలు న్యాయమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించే అవకాశం ఉంది. అంతేకాకుండా, కొన్ని ప్రాంతాల్లో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) తగిన ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల రిజర్వేషన్లలో అసమతుల్యతలు ఏర్పడే అవకాశం ఉందని వాదనలు వినిపిస్తున్నాయి. ఈ పునర్విభజన ప్రభావం కేవలం రాజకీయ ప్రాతినిధ్యానికే పరిమితం కాదు, ఇది కేంద్రం నుండి రాష్ట్రాలకు నిధుల కేటాయింపును కూడా ప్రభావితం చేస్తుంది. ఈ నేపథ్యంలో, పునర్విభజన ప్రక్రియ మరింత పారదర్శకంగా, సమ న్యాయం చేకూర్చే విధంగా ఉండాలని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా కోరుతున్నాయి.వెయిటేజీ విధానంతో తీవ్ర నష్టం!రాజ్యాంగంలోని ఆర్టికల్ 280 ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు నియమించబడే ఆర్థిక సంఘం, పన్నుల పంపిణీ, గ్రాంట్ల కోసం సిఫార్సులు చేస్తుంది. ఈ సిఫార్సులు జనాభా, ఆదాయం, భౌగోళిక విస్తీర్ణం, పన్నుల వసూళ్ల వంటి వివిధ అంశాల ఆధారంగా రూపొందించబడతాయి. ఉదాహరణకు, 15వ ఆర్థిక సంఘం (2021-26) నిధుల పంపిణీ కోసం 2011 జనాభా లెక్కలను ప్రామాణికంగా తీసుకుంది. ఇందులో జనాభాకు 15%, జనాభా పనితీరుకు 12.5%, ఆదాయ భేదానికి 45%, భౌగోళిక విస్తీర్ణానికి 15%, అటవీ, పర్యావరణ అంశాలకు 10%, పన్నుల వసూళ్ల పనితీరుకు 2.5% ప్రాధాన్యత ఇవ్వబడింది. ఈ వెయిటేజీ విధానం భవిష్యత్తులో నిధుల కేటాయింపులో కీలక పాత్ర పోషించనుంది. ఈ విధానం దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలిగిస్తుందని వాదనలు వినిపిస్తున్నాయి. తక్కువ జనాభా వృద్ధి ఉన్న రాష్ట్రాలకు తక్కువ నిధులు రావడం, నిధుల కేటాయింపు మధ్య సంబంధాన్ని సూచిస్తుంది. అయితే, భవిష్యత్తులో 2026 తర్వాత జరిగే డీలిమిటేషన్ కొత్త జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల సంఖ్యను మార్చే అవకాశం ఉంది. ఒకవేళ ఆర్థిక సంఘం భవిష్యత్తులో నిధుల కేటాయింపులో జనాభాకు అధిక ప్రాధాన్యత ఇస్తే, జనాభా పెరిగిన రాష్ట్రాలకు ఎక్కువ నిధులు, జనాభా స్థిరంగా ఉన్న లేదా తక్కువగా ఉన్న రాష్ట్రాలకు తక్కువ నిధులు వచ్చే అవకాశం ఉంది.ఈ సమస్యల పరిష్కారానికి జనాభా ప్రాముఖ్యతను తగ్గించడం, ఇతర ప్రమాణాల ప్రాధాన్యతపై కమిషన్ వేయడం వంటి సూచనలు ఉన్నాయి. భవిష్యత్తులో ఆర్థిక ప్రగతి వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని, సార్వత్రిక సంప్రదింపులు, స్వతంత్ర నిపుణుల కమిటీల ద్వారా సమతుల్యమైన డీలిమిటేషన్ విధానాన్ని అభివృద్ధి చేయాలి. రాజకీయ ఒత్తిళ్లను నివారించే రాజ్యాంగ భద్రతలు లాంటి మార్గాలను పకడ్బందీగా అమలు చేయడం అవసరం. అమెరికా, కెనడా వంటి ఇతర సమాఖ్య వ్యవస్థలతో పోల్చి చూసి, సమతుల్యమైన డీలిమిటేషన్ విధానాన్ని అభివృద్ధి చేయవచ్చు. సమగ్రతను కాపాడుతూ, భారత ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే విధంగా డీలిమిటేషన్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది.

## ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన్ పథకం దరఖాస్తుదారులకు వెంటనే బ్యాంక్ రుణాలను మంజూరు చేయాలి




రాయల్ జర్నలిజం (బాపట్ల) మే 13 : ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించా లని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో విద్యుత్, డి.ఆర్.డి.ఎ, సోలార్ కంపెనీ డీలర్లుతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన్ పథకం క్రింద ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన్ పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారు లకు వెంటనే బ్యాంక్ రుణాలను మంజూరు చేయాలని ఆయన చెప్పారు. సోలార్ కంపెనీలు వారికి కేటాయించిన ప్రాంతాల్లో మాత్రమే పనులు చేపట్టాలని చెప్పారు. డిస్కీమ్ అధికారులు సోలార్ కంపెనీ ప్రతి నిధులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన చెప్పారు. సోలార్ డీలర్ల ను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ట్రాన్స్ కో ఎస్.ఇ శ్రీనివాసరావు,సోలార్ కంపెనీ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## దయా బాబు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి

రాయల్ జర్నలిజం (పర్చూరు) మే 13 :తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ప్రదాన కార్యదర్శి , సీనియర్ నేత తానికొండ దయాబాబు మృతి పట్ల తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశా రు. దయా బాబు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దయా బాబు మరణం తెలుగుదేశం పా ర్టీకి,ఆయన కుటుంబానికి తీరని లోటు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక క్రమశిక్షణ కలిగిన నాయకున్ని కోల్పోయిందన్నారు. తన జీవితాంతం తెలుగుదేశం పార్టీ కోసం పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేశారని కొనియాడారు. అందరినీ ఆప్యాయంగా చిరునవ్వుతో పలకరించే దయాబాబు మరణం జీర్ణించుకోలేనిదన్నారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు ప్రధాన కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు తొలి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రాక్షస పాలనను నిర్భయంగా ఎదిరించి ఖండించారని గుర్తు చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని దేవుని ప్రార్థించారు. దయ బాబు కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంతో అధికారులంతా సమన్వయంతో విధులు నిర్వహించాలి: లంకా దినకర్ బాబు




రాయల్ జర్నలిజం (బాపట్ల) మే 13 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని 20 సూత్రాల కార్యక్రమాల అమలు ఏపీ చైర్మన్ లంకా దినకర్ బాబు అన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు, పురోగతి, మౌలిక సదుపాయాల కల్పనలో 20 సూత్రాల కార్యక్రమాల అమలు తీరుపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. వ్యవసాయ, పశుసంవర్ధక, డ్వామా, డి ఆర్ డి ఏ, ఆర్డబ్ల్యూఎస్, పిఆర్, గృహ నిర్మాణ, నైపుణ్యాభివృద్ధి సంస్థ, విద్యుత్, పబ్లిక్ హెల్త్, మెప్మా, పర్యాటక శాఖలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంతో అధికారులంతా సమన్వయంతో విధులు నిర్వహించాలని 20 సూత్రాల కార్యక్రమాల ఏపీ చైర్మన్ తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి, స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పనిచేస్తున్నారన్నారు. వారి ఆలోచనలకు తగినట్టుగా అధికారులంతా కలిసి పని చేసినప్పుడే సత్ఫలితాలు వస్తాయన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా జిడిపి 11.2 శాతం ఉండగా, రానున్న ఏడాదిలో 15 శాతానికి చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. అభివృద్ధి వైపు బాపట్ల జిల్లా అడుగులు వేయాలంటే క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చాలా ముఖ్యమన్నారు. నీతి ఆయోగ్ సూచనలను పరిగణనలోకి తీసుకుని వాటికి అనుగుణంగా పని చేయాల్సి ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయంలో సాగు విస్తరణం పెరిగితే, రసాయనాల వినియోగం పూర్తిగా అరికట్టవచ్చన్నారు. సూర్యలంక, రామాపురం, మోటుపల్లి బీచ్ లు అభివృద్ధి చెందితే స్వర్ణాంధ్ర ప్రదేశ్ లో బాపట్ల జిల్లాను భాగస్వామ్యం చేయవచ్చన్నారు. పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పడేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. సమాజంలో ఎలాంటి భేదాలు లేకుండా ప్రజలందరికీ సమానంగా హక్కులు, వనరులు కల్పించడమే అంతిమ లక్ష్యమన్నారు. ప్రకృతి వ్యవసాయంలో 70 వేల ఎకరాలు ప్రస్తుతం సాగవుతుండగా రామన్న సంవత్సరంలో మరింత పెంచాలని చైర్మన్ దినకర బాబు చెప్పారు. పీఎం ఫసల్ బీమా పథకంపై అవగాహన కల్పించకపోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. ప్రీమియం సొమ్ము సకాలంలో చెల్లించేలా అవగాహన కల్పించాలన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రస్తుతం 1.42 లక్షల మంది లబ్ధిదారులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని, గడచిన ఆరేళ్లలో రూ.800 కోట్లు రైతులకు అందాయన్నారు. గతేడాది 1,29,502 టన్నుల ఎరువులు కాగా, ఐదేళ్లలో 6,17,584మెట్రిక్ టన్నుల రాయితీ ఎరువులు రైతులకు ఇచ్చామన్నారు. బిందు సేద్యంతో పంటల దిగుబడి గతేడాది 30% పెరిగిందన్నారు. తుంపర సేద్యంలో 3000 ఎకరాల విస్తీర్ణం లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఒంగోలు గిత్త ఎద్దుల జాతి వృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గడిచిన మూడేళ్లలో 9,418 కృత్రిమ పశుగర్భ దారుణతో పశువులు ఉత్పత్తి చేశామన్నారు. జిల్లాలో ప్రజల అవసరాలకు తగినట్టుగా పాల ఉత్పత్తి పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధిహామీపథకం అమలులో నిధులు దుర్వినియోగం గాకుండా అధికారులు పనిచేయాలని చైర్మన్ దినకర బాబు తెలిపారు. గతేడాదిలో 65లక్షల పనిదినాలతో రూ.195 కోట్లు వినియోగించాలని లక్ష్యం కాగా, రూ.182 కోట్లు ఖర్చు చేయడం ఏమిటని ప్రశ్నించారు. మెటీరియల్ కాంపోనెంట్ లోనూ రూ.110 కోట్లు లక్ష్యం కాగా, రూ.90 కోట్లు వెచ్చించటమేమిటని ఆరా తీశారు. పూర్తిస్థాయిలో లక్ష్యాలను చేరుకోలేకపోవడంతో జిల్లాకు రావలసిన నిధులు కోల్పోయామని అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల జాప్యంతో రూ.56 కోట్లు నిధులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత ఐదేళ్లలో మెటీరియల్ కాంపోనెంట్ వ్యయం ద్వార కల్పించిన ఉపాధి పనులలో ఆస్తుల నాణ్యత, నిబంధనలకు విరుద్ధంగా చేసిన వ్యయంపైనా విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. కూలీలకు పని దినాలు కల్పిస్తూ అమృత్ సరోవర్, పశువుల షెడ్, ఇంకుడు గుంతల నిర్మాణంలో లక్ష్యాలు చేరుకోవాలన్నారు. అర్హత కలిగిన కుటుంబానికి నిర్దేశిత 100 రోజుల పనిదినాలు కల్పించాల్సి ఉండగా, సగటున కేవలం 40 రోజుల పనిదినాలు మాత్రమే కల్పించడం ఏమిటని ప్రశ్నించారు. లక్ష్యాలను అధికంగా నిర్దేశించుకున్నప్పుడే పేదలకు కనీసం పని దినాలు కల్పించే అవకాశం ఉంటుందన్నారు. జలవనరులు అందుబాటులో లేకుండా గృహాలకు ట్యాప్ కనెక్షన్ ఇస్తే ఏం ప్రయోజనమని 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ ప్రశ్నించారు. గడిచిన ఐదేళ్లలో రూ.587.56 కోట్ల నిధుల అంచనాతో 1,420 పనులను మంజూరు చేస్తే, కేవలం రూ.38.77కోట్ల విలువైన 325 పనులు పూర్తి చేయడమేమిటిని ఆరా తీశారు. జల్ జీవన్ మిషన్ కింద ఏర్పాటుచేసిన కొళాయి కనెక్షన్లకు జల వనరుల లభ్యత లేక సురక్షిత శుద్ధ జలం అందడం లేదన్నారు. పేదలకు మంజూరు చేసిన గృహాలలో తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేకపోతున్నారన్నారు. పనులలో పురోగతి లేని గుత్తేదారులను తొలగించి కొత్తవారికి కేటాయించాలన్నారు. పల్స్ సర్వేలో పక్కాగా వివరాలు సేకరించాలన్నారు. గ్రామీణ సడక్ యోజన కింద రూ.70.49 కోట్ల అంచనా వ్యయంతో 8 రహదారులు, మూడు బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. మొత్తంగా 54.27 కి.మీ. పొడవున చేపట్టే పనులలో ఇప్పటివరకు 27.08 కి.మీ. సంబంధించిన రూ.17.09 కోట్ల పనులు జరుగుతున్నాయన్నారు. ఒక పని ప్రారంభం కాలేదన్నారు. జిల్లాలో 14 ఆవాస గ్రామాలకు రహదారులు అనుసంధానం కాలేదన్నారు. గ్రామాలలో రోడ్లు నిర్మిస్తున్నారు. కానీ సైడ్ కాల్వలు విస్మరించడం ఏమని నిలదీశారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వాటిని ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. పంచాయతీరాజ్ కింద 2,250 కిలోమీటర్ల మేర రహదారులుండగా, 75 కిలోమీటర్ల మేర రహదారులు మరమ్మతులకు గురయ్యాయన్నారు. 50,415 గృహాలు జిల్లాకు మంజూరు కాగా, 18,297 గృహాలు పూర్తయ్యాయన్నారు. నివాసయోగ్యమైన మౌలిక సదుపాయాల కల్పన లేక లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. పేదలు తమ గృహాలను నిర్మించుకోలేక పోతున్నారన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు వెంటనే చర్యలను తీసుకోవాలని అధికారులకు సూచించారు. 2,304 టిడ్కో గృహాలు కేటాయించగా, 430 గృహాలనే లబ్ధిదారులు నమోదు చేసుకున్నారన్నారు. పర్యాటకంగా బాపట్లను అభివృద్ధి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని దినకరబాబు చెప్పారు. కేంద్ర ప్రాయోజిత స్వదేశీ దర్శన్ పథకం క్రింద సూర్యలంక బీచ్ లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రూ.97.52 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. సూర్యలంక, రామాపురం బీచ్ ల " బ్లూ ఫ్లాగ్ " స్టేటస్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలులో వేగం పెంచాలన్నారు. కనిష్ఠంగా రూ.30 వేలు, గరిష్ఠంగా రూ.78 వేలు సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇప్పటివరకు 71,136 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, కేవలం 1,137 మందికి మాత్రమే ఇన్స్టాలేషన్ చేయడం నిరాశజనకంగా ఉందన్నారు. పీఎం కుసుమ్ పథకం కింద జిల్లాలో 17 మెగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా 22 ఫీడర్లు ఏర్పాటు, 7 సబ్ స్టేషన్లు ప్రతిపాదించగా 83.50 ఎకరాల భూమిని గుర్తించామన్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం క్రింద జిల్లాలో ఒక లక్ష 60,547 రేషన్ కార్డులకు బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. అక్రమ రవాణా జరుగుతున్న బియ్యాన్ని పట్టుకోగా, గత కొద్దికాలంలో 108 కేసులు నమోదు చేశామని, 3,790 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేసినట్లు వివరించారు. అర్హులకు మాత్రమే రేషన్ బియ్యం అందేలా చూడాలన్నారు. పొదుపు సంఘాల మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో "లాక్ పతి దీదీ" పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, 84,479 మందిని గుర్తించామన్నారు. రుణాల అందిస్తున్నట్లు చెప్పారు. 4 డ్రోన్లను పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలకు అందిస్తామన్నారు. వారికి శిక్షణతో చిన్న, సన్నకారుల రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా డ్రోనుల వినియోగానికి అవకాశం కల్పిస్తామన్నారు. రాయితీపై డ్రోన్ లను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. పీఎం విశ్వకర్మ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం సహాయంతో 18 రకాల చేతి వృత్తుల వారికి నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. రూ.15 వేలు విలువైన టూల్ కిట్, వడ్డీ లేని బ్యాంకు రుణం కోసం జిల్లాలో 36,192 దరఖాస్తులు వచ్చాయన్నారు. 2,649 మందికి మాత్రమే శిక్షణ పూర్తి చేశామని అధికారులు చెప్పడంతో సమగ్ర వివరాలు లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. పేదరిక నిర్మూలన, యువతకు ఉపాధి కల్పన, తాగునీరు అందించడమే లక్ష్యంతో అధికారులు పని చేయాలని మార్గ నిర్దేశం చేశారు. 20 సూత్రాలను అధికారులు పరిగణనలోకి తీసుకుని చక్కగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, సిపిఓ కె శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లే అవుట్లు వేసేవారు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు ప్రకారమే వేసుకోవాలి: జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి




రాయల్ జర్నలిజం (బాపట్ల) మే 13 : లే అవుట్ల క్రమబద్ధీకరణలో నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. మంగళవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో బాపట్ల మున్సిపాలిటి మరియు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అక్రమ లే అవుట్ ల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. 2019 నుండి మున్సిపాలిటీ, బావుడా పరిధిలోని తొమ్మిది మండలాలలో మొత్తం 183 అనధికార లే అవుట్లను గుర్తించి వాటి వివరాలను డిటిసిపికి పంపటమైనదని అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అందులో 86 లే అవుట్లను 22ఎ కింద గుర్తించి రిజిస్ట్రేషన్ కాకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్,స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కు పంపడమైనదని మిగిలిన 97 లే అవుట్లను సబ్ డివిజన్లుగా చేసి పంపాలని వాటిని తిప్పి పంపారని వారు కలెక్టర్ కు వివరించారు. 97 లే అవుట్లకు సంబంధించి సర్వే నెంబర్లు వారీగా ఆయా తాసిల్దార్లతో సబ్ డివిజన్ చేయించి వాటి వివరాలను బావుడాకు తెలియజేయాలని రెవెన్యూ డివిజన్ అధికారులను ఆయన ఆదేశించారు. ఆ వివరాలను డిటిసిపికి పంపి వాటిని రిజిస్ట్రేషన్ చేయకుండా చర్యలు తీసుకోవాలని బావుడా అధికారులను ఆయన ఆదేశించారు. అనధికారిక 183 లే అవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి సానుకూలంగా, సలహాలతో డిటిసిపికి అనుమతుల కొరకు లేఖ రాయాలని ఆయన బావుడా అధికారులను సూచించారు. కొత్త లేఅవుట్ల అనుమతులకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. మున్సిపాలిటీలలో మరియు పంచాయ తీలలో గృహ నిర్మాణాలకు అనుమతులకు సంబంధించి ప్రభుత్వం సూచించిన నియమాలను పి పి టి ద్వారా బావుడా అధికారి వివరించారు. ఎవరైనా గృహాలు నిర్మించుకోవాలనుకునేవారు వారి దరఖాస్తులను పంచాయతీరాజ్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా మాత్రమే చేసుకోవాలన్నారు. %ఔఎజూ.ఖజూ.ప్రశీజ.ఱఅ% మరియు %జూశీతీవశ్రీ.ఖజూఎఎం.ప్రశీజ.ఱఅ% ద్వారా జిల్లాలో అప్రూవ్డ్ లేఅవుట్ల వివరాలను తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. లేఅవుట్లు వేసేవారు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు ప్రకారం వేసుకోవాలని ఆయన లేఅవుట్ల యజమానులకు సూచించారు. నిబంధనల మేరకు లేఅవుట్లు వేసుకునే వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆటంకం ఉండదని, వారు నిస్సందేహంగా వ్యాపారం చేసుకోవచ్చని ఆయన అన్నారు. లేఅవుట్లు వేయాలి నిర్మాణాలు జరగాలని ఆయన తెలిపారు. ఈ రకంగా లేఅవుట్ల నిర్మాణాల వలన అన్ని రంగాల వారికి ఉపాధి కలుగుతుందని, వ్యాపారం జరుగుతుందని తద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర జిడిపి రేటు పెరుగుతుందని అన్నారు. జిల్లాలో పంచాయతీ సెక్రటరీలు 167 ఏ క్రింద అడ్డగోలుగా అవకతవకలకు పాల్పడుతూ లేఅవుట్లకు అనుమతులు ఇస్తున్నారని పేపర్లో వార్తలు వస్తున్నాయి అని తెలిపారు. వార్తల ఆధారంగా ఆయా ప్రాంతాలను తనిఖీ చేసి దానికి కాలుకులైన సెక్రటరీల యొక్క నివేదిక తయారు చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆయన ఆదేశించారు. వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారులు స్వయంగా వారి తాసిల్దాలతో పర్యవేక్షిస్తూ ఇటువంటి అవకతవకలకు పాల్పడే సెక్రటరీలపై చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్, బాపట్ల, చీరాల,రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, బాపట్ల, రేపల్లె,అద్దంకి, చీరాల మున్సిపల్ కమిషనర్లు,బావుడా ప్లానింగ్ అధికారి షేక్ ఖలీషా, లైసెన్స్ టెక్నికల్ ఇంజనీర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా చెన్నకేశవ స్వామి కళ్యాణం

**జగ్గయ్యపేట** ( రాయల్ జర్నలిజం)
వైశాఖ పౌర్ణమి పురస్కరించుకొని పట్టణంలోని ఆది చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని అతి పురాతనమైన చారిత్రక ప్రాశస్త్యం గల శ్రీ, భూ, ఆండాళ్ సమేత చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైశాఖ పౌర్ణమి సందర్భంగా సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఆకుల స్వాతి కుమార్, విజయ దంపతుల నేతృత్వంలో చెన్నకేశవ స్వామి భక్త బృందం ఆధ్వర్యంలోస్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు తూమాటి జయ నరసింహాచార్యులు,అలహరి చక్రపాణి ల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తట్ట రంగ రామానుజమ్ స్వామి వారి కళ్యాణ మహోత్సవ విశేషాలను విశ్లేషణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకున్నారు.



# చెంజెస్ ఆధ్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై కళా జాతల ద్వారా అవగాహన



కాకినాడ( రాయల్ జర్నలిజం) హెచ్ఐవి/ఎయిడ్స్ గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు చెంజెస్ సంస్థ విస్తృత వినూత్న కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా సంస్థ వివిధ ప్రాంతాల్లో కళా జాతలను నిర్వహిస్తోంది. ఈ కళా జాతల్లో జానపద నృత్యాలు, నాటకాలు, పాటల ద్వారా హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధుల గురించి సమగ్ర సమాచారం ప్రజలకు అందించెందుకు ప్రయత్నం చేస్తోంది.రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ తాడేపల్లి గుంటూరు జిల్లా, కాకినాడ జిల్లా ఇంటిగ్రేటెడ్ స్ట్రాటాజీ ఫోర్ హెచ్ ఐ వి, ఎయిడ్స్ క్లస్టర్ సంయుక్తంగా ఈ కార్యక్రమాల ద్వారా హెచ్ఐవి వ్యాప్తి మార్గాలు, నిర్ధారణ పద్ధతులు, చికిత్స అవకాశాలు, మానసిక దృఢత అవసరం వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కలుగుతుంది. సమాజంలో హెచ్ఐవి బాధితుల పట్ల దయాగుణం, మానవతా దృక్పథాన్ని పెంపొందించేందుకు కూడా చెంజెస్ సంస్థ ఈ కార్యక్రమాలను వినియో గిస్తోంది.చెంజెస్ సంస్థ ప్రతినిధి తెలిపారు, "కళా రూపాలు ప్రజల హృదయాలను తాకగలిగే శక్తివంతమైన మార్గం. అవగాహన కలిగించడంలో ఇది గొప్ప భూమిక పోషిస్తోంది," అని అన్నారు. ఈ కార్యక్రమాలను ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల మద్దతుతో పలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో భాగంగా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ( డి ఎల్ ఏ టి వో) అధికారి ఆర్. రమేష్ ఆదేశాలతో, క్లస్టర్ ప్రాజెక్టు మేనెజర్ కే వి ఆర్. శైలజ, చేంజెస్ ప్రాజెక్టు డైరెక్టర్ కే. పుష్పా కుమారి ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడ అర్బన్,గుడారి గుంట లక్ష్మీ హాస్పిటల్ ప్రాంగణంలో వీధి నాటకం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ మరియు వ్యాధి ఎలా వస్తుంది? ఎలా వ్యాపించదు మరియు సుఖ వ్యాధులు రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజంలో కలిసి జీవించాలి సుఖ వ్యాధులు మరియు క్షయ వ్యాధి సంబంధం గూర్చి వాటి చికిత్స గూర్చి కండోమ్ యొక్క ఉపయోగాలు గూర్చి ఆరోగ్య విషయాల పట్ల కళా జాతర ద్వారా అవగాహన కల్పించారు కార్యక్రమంలో ప్రేక్షకులు ఆరోగ్య సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డి నాగమణి ఐ. సి. టి. సి కౌన్సిలర్ చంద్రమౌళి షేర్ ఇండియా (పీ.ఓ) చెంజెస్ ప్రాజెక్టు పి దుర్గా భవాని ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గా భవాని,జి శ్రీలక్ష్మి,చేంజెస్ కాకినాడ సంస్థ సిబ్బంది శివా, సునీత, నాగ దుర్గ, సరోజ, నారాయుడు, గౌరి, గాయత్రి, సుశీల, చైతన్య కళాభారతి వెల్ఫేర్ అసోసియేషన్ కళాకారులు ట్రూప్ ఆర్గనైజర్:- వీర్నాల కృష్ణ మరియు బృంద సభ్యులు, దువ్వూరి శేషు కుమారి,గుబ్బల శ్రీనివాసరావు,ఎడవల్లి సత్య వర్మ,,విప్ప గోవిందరాజు,ఎడవల్లి రమణబాబు పాల్గొని కళా జాతర బృందం వారు ప్రదర్శన చేసి ఉన్నారు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి, అనంతరం అధికారులు కళాకారులని అభినందించినారు



# గ్లోబలీ మున్నూరు కాపు కమ్యూనిటీ కనెక్టింగ్ మహాసభకు ఆహ్వానం అందుకున్న సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట** ( రాయల్ జర్నలిజం)
గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈ నెల 30, 31 వ తేదీలలో అమెరికా దేశంలో వాషింగ్టన్ రాష్ట్రంలో గ్లోబలీ మున్నూరు కాపు కమ్యూనిటీ కనెక్టింగ్ మహాసభకు విచ్చేయాలని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను కి ఆహ్వానం అందించిన సంస్థ వ్యవస్థాపక సభ్యులు సంగాని రజనీకాంత్ మరియు ఎన్ఆర్ఐ పులుగుజ్జు వేణు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు నెరుసు కృష్ణాంజనేయులు, పసుపులేటి సాయి బాబు , రామసాని శ్రీనివాస్ నాయుడు పూల నాగరాజు , జితేంద్ర, గాజుల గిరిరాజు, డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ (బెస్ట్ హాస్పిటల్), కొమ్మవరపు భాను ప్రసాద్ , రుద్ర శేఖర్ నాయుడు , పలువురు మున్నూరు కాపు అసోసియేషన్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



# మాలల ఆత్మగౌరవం నిలబెట్టేలా దద్దరిల్లిన మహారణభేరి వేదిక

## రెండు తెలుగు రాష్ట్రల మాలనాయకులతో కిక్కిరిసిన సభా ప్రాంగాణం




**కాకినాడ** ( రాయల్ జర్నలిజం)
మాలల ఆత్మ గౌరవం, రిజర్వేషన్అడ్డుకట్టు, న్యాయ పోరాటాలా కార్యాచరణ దిశగా మాలల మహా రణభేరి మహా సభ ఆద్యంతం మాల మహానాడు వ్యవస్థాపాకులు స్వర్గీయ పి. వి. రావు ఆశయాల సాధన దిశగా అనుసరించాల్సిన వ్యూహరచన లక్ష్యంగా సాగింది. పి. వి. రావు మాలమహానాడు నేషనల్ ప్రెసిడెంట్ పండు అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశనికి తెలంగాణ మాలమహానాడు నాయకులు, తెలంగాణ ఎమ్మెల్యే జి. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిధిగా హాజరై మాలసామాజిక వర్గానికి రిజర్వేషన్ అంశంలో జరుగుతున్న అన్యాయాన్నికి అండగా నిలుస్తున్న ప్రభుత్వాలను ఎదుర్కొనేందుకు సంసిద్ధులై ఉండాలని అందుకుగాను మాలలు ఐకమత్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మాలల హక్కులు కోసం స్వర్గీయ పి.వి. రావు చేసిన కృషి, పోరాట పటిమ భవిష్యత్ తరాలకు అందజేయడమే లక్ష్యంగా పి. వి. రావు మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పండు అశోక్ కుమార్ సాగిస్తున్న చైతన్య స్ఫూర్తి యజ్ఞనికి అండగా నిలవాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. పి. వి. రావు మాల మహానాడు జాతీయాఅధ్యక్షులు పండు అశోక్ కుమార్ మాట్లాడుతూ మాలలను అణగతొక్కేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరోసారి కుట్ర పూరిత చర్యలకు పాల్పడుతుందని దీనిని మాలసోదరులు ఐక్యతతో తిప్పిగోట్టాడానికి నడుం బిగించాలని అన్నారు. మాలమహానాడు వ్యవస్థపకులు స్వర్గీయ పి. వి. రావు జన్మదిన వేదిక సాక్షిగా ఇంత భారీ సభ ఏర్పాటుకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దళితులను సమిదులుగా చేసుకుని వారి మధ్య ఎస్సి వర్గీకరణ చిచ్చు రాజేసి పాశవిక క్రీడా వినోదం చూస్తూన్నాయని అన్నారు.దేశ సర్వోన్నత న్యాయస్థానం 5గురుతో కూడిన ధర్మాసనం సైతం ఎస్సీ వర్గీకరణ సమ్మతం కాదని తీర్పు వెలువరించినా రాజకీయ పార్టీలు ఆ తీర్పును దిక్కరిస్తూ వర్గీకరణ ఆర్డినెన్స్ తేవాలనే దొడ్డి దారి ప్రయత్నాలను మాలలు తిప్పి గోట్టెందుకు ముందడుగు వేయాలని విజ్ఞప్తి చేసారు.త్వరలో జరగ బోయే డి. ఎస్సీ, గురుకుల ప్రవేశ పరీక్షల్లో అన్యాయం జరగ బోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాదిగా మాలలు తరలి వస్తుంటే ప్రభుత్వానికి కడుపు మంట కలిగి నిరోదించే ప్రయత్నాలు చేసిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాలనుండి కాకినాడ వస్తున్న మాలలకు ప్రైయివేట్ స్కూల్ బస్సులు ఏర్పాటు చేస్తే వాటిని కూడా అడ్డుకుని ప్రభుత్వం తన పక్ష పాత వైఖరి చూపించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత ప్రజా చైతన్యం వ్యవస్థపక అధ్యక్షులు బంగా సతీష్ కుమార్, మాల సంఘాల కాకినాడ ఉప అధ్యక్షులుమూలే మేఘరాజు తొండ మండలం మాల సంఘాల జె ఏ సి నాయకులు చిందాడ అర్జున రావు, పి. వి రావు మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి నర్సింహా మౌర్య, ఖండవిల్లి లోవరాజు, మాతా సుబ్రహ్మణ్యం, పిల్లి శివకుమార్, కె రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పల్లి దుర్గ ప్రసాద్ (తేజ) జన్మదిన వేడుకలకు హాజరైన సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట** ( రాయల్ జర్నలిజం)
విజయవాడ జనసేన పార్టీ 6 వ డివిజన్ అధ్యక్షులు పల్లి దుర్గ ప్రసాద్ (తేజ) జన్మదిన వేడుకలకు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ ఐడి కార్డులు, పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందేశ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొపన్న భవకుమార్ , జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ , టీడీపీ 6 వ డివిజన్ అధ్యక్షులు గంగాధర్, జనసేన నాయకులు డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ (బెస్ట్ హాస్పిటల్), గాదిరెడ్డి పూర్ణచంద్రరావు (అమ్ములు) , దోమకొండ అశోక్ , రుద్ర శేఖర్ నాయుడు , చిరంజీవి అభిమాన సంఘం నాయకులు కృష్ణ ప్రసాద్ , కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట** ( రాయల్ జర్నలిజం)
జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ సూచనల మేరకు దేశ సైన్యానికి దైవ బలం ఉండాలని విజయవాడలో ఇంద్ర కీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ వారిని ప్రార్థిస్తూ జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , శాసనమండలి విప్ పిడుగు హరిప్రసాద్ , ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను నేతృత్వంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మోపిదేవిలో పూజలు



కృష్ణాజిల్లా
**అవనిగడ్డ** ( రాయల్ జర్నలిజం)
సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు చేసిన ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ భారత ప్రభుత్వానికి, త్రివిధ దళాలకు మద్దతుగా భారీ తిరంగా ర్యాలీ పెహల్గామ్ ఘటనపై దేశంలో ముందుగా స్పందించిన పార్టీ జనసేన : బుద్ధప్రసాద్ జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పూజలు చేశాం : ఎంపీ బాలశౌరిభారత్ జోలికి వస్తే ఏం చేయగలమో నిరూపించాం : ఎంపీ బాలశౌరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రధాని మోడీకి ఉత్తేజాన్ని, బలాన్ని ప్రసాదించాలని పూజలు చేశాం జాతీయ భావాలతో జనసేన పార్టీ పిలుపు మేరకు షణ్ముఖ క్షేత్రాల్లో పూజలు : బుద్ధప్రసాద్ ఎన్ని విపత్తులు వచ్చినా ఈ దేశాన్ని కాపాడుకోవాలి : బుద్ధప్రసాద్ ఒప్పందాలు ఉల్లంఘించడం పాకిస్తాన్ అలవాటు : బుద్ధప్రసాద్ప్రధానికి అండగా, సైన్యానికి మద్దతుగా నిలవాలి : బుద్ధప్రసాద్ త్రివిధ దళాలకు శక్తిని సమకూర్చాలని షణ్ముఖ క్షేత్రంలో పూజలు చేశాం : బుద్ధప్రసాద్

# జీవో నెం 3 పునరుద్దనపై భేటీ.. వంద శాతం ఛాన్స్ వారికే ?

అమరావతి :ఏజన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు వంద శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు గిరిజన సంక్షేమశాఖ అధికారులతో ఈ అంశంపై సమీక్ష నిర్వహించారు. 2000లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నంబర్ 3 జారీ చేసి ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు 100% రిజర్వేషన్లు కల్పించిందని గుర్తుచేశారు.అయితే 2020లో సుప్రీంకోర్టు ఆ జీవోను రద్దు చేసిన విషయం తెలిపారు. గత ప్రభుత్వం ఈ విషయంలో సమీక్ష పిటిషన్ వేయడంలో నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. దాంతో గిరిజనులు ఈ జీవో ద్వారా లభించే ప్రయోజనాలను కోల్పోయారన్నారు. జీవో 3 పునరుద్ధరణకు న్యాయపరంగా ఉన్న అవకాశాలు, అడ్డంకులపై అధికారులతో సీఎం చర్చించారు. ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీ మేరకు, వారిని మళ్లీ ఆ లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇందులో భాగంగా గిరిజనులు, సంఘాల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే, సుప్రీంకోర్టు తీర్పులు, రాజ్యాంగ నిపుణుల సలహాలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. అయితే అధికారులు సీఎం చంద్రబాబుకు మూడు ఆప్షన్స్ వివరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 100% రిజర్వేషన్లు కొనసాగించడం.. గిరిజన జనాభా శాతానికి అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించడం.. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం 50% మించకుండా రిజర్వేషన్లు ఇచ్చి హక్కులు కాపాడడమనీ స్పష్టం చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. గిరిజనుల హక్కులకు పూర్తిగా కట్టుబడి ఉన్నామన్నారు. ఏ ఒక్క అవకాశం అయినా వదులుకోకుండా న్యాయం చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. విద్య, వైద్యం లాంటి రంగాల్లో కూడా ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

## మెగా డీఎస్సీ 2025కి అప్లై చేశారా? మరో రెండు రోజులే గడువు..




అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ నడుస్తుంది. వీటిలో జిల్లా స్థాయిలో 14,088, రాష్ట్ర, జోనల్ స్థాయిలో 2,259 పోస్టులున్నాయి. అయితే దరఖాస్తు గడువు సమీపిస్తున్నందు వల్ల అభ్యర్థులు తుది గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మరో రెండు రోజుల్లోనే అంటే మే 15వ తేదీతో దరఖాస్తు గడువు ముగియనుంది. మరోవైపు జూన్ 6 నుంచి ఆన్‌లైన్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత వెలువడిన అతి పెద్ద డీఎస్సీ ఉద్యోగ నోటిఫికేషన్ ఇదే కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగులు పోస్టులకు పోటీపడనున్నారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోనివారు చివరి నిమిషం వరకు వేచిచూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచిస్తున్నారు.ఈ నోటిఫికేషన్ కింద ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తులు, పురపాలక, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, జువెనైల్ సంక్షేమ పాఠశాలల్లోని ఖాళీలకు జిల్లా స్థాయిలో.. బధిర, అంధుల పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్, ఏపీ ఆదర్శ పాఠశాలలు, సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని పోస్టులను రాష్ట్ర, జోనల్ స్థాయిల్లో భర్తీ చేయనున్నారు. వీటిల్లో ఎస్జీటీ పోస్టులు 6,599, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 7,487 ఉన్నాయి. రాష్ట్ర స్థాయి పోస్టులు 259 ఉన్నాయి. ఇక జోన్ వారీగా చూస్తే జోన్-1లో 400, జోన్-2లో 348, జోన్-3లో 570, జోన్-4లో 682 పోస్టులు కలిపి మొత్తం 2,228 ఉన్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు, పురపాలక పాఠశాలల్లో కలిపి మొత్తం 13,192 ఖాళీలు ఉన్నాయి. ఇక గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 881, జువెనైల్ పాఠశాలల్లో 15, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే బధిరులు, అంధుల పాఠశాలల్లో 31 పోస్టులు ఉన్నాయి.ఆన్‌లైన్ రాత పరీక్షలు జూన్ 6 నుంచి జులై 6 వరకు మొత్తం నెల రోజులపాటు జరగనున్నాయి. హాల్ టికెట్లను మే 30 నుంచి అందుబాటులోకి తీసుకువస్తారు. ప్రాథమిక కీ చివరి పరీక్ష తర్వాత 2వ రోజు విడుదల చేస్తారు. కీపై అభ్యంతరాలు ప్రారంభ కీ నుండి 7 రోజులలోపు తెల్పవల్సి ఉంటుంది. అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజుల తర్వాత తుది కీ విడుదల చేస్తారు. ఫైనల్ కీ తర్వాత ఏడు రోజులకు మెరిట్ జాబితా విడుదల చేయనున్నారు. ప్రిన్సిపల్, పీజీటీలకు 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. ప్రిన్సిపల్, పీజీటీ, టీజీటీ పోస్టులకు పేపర్1లో ఇంగ్లిష్ లాంగ్వేజ్ స్కిల్ టెస్ట్ నిర్వహిస్తారు. ఇందులో ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి 60 మార్కులు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 50 మార్కులు వస్తేనే పేపర్ 2 మార్కులు లెక్కిస్తారు. టీజీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టులకు టెట్ వెయిటేజీ 20 శాతం ఉంటుంది.

## తలకొన అడవిలో యువకులు, ఇద్దరు యువతులు.. పోలీసులు వెళ్లేసరికి..



రాజంపేట : అన్నమయ్య జిల్లా రాజంపేట పరిధిలోని అడవుల్లో అసాంఘిక కార్యకలాపాలు కలకలం రేపుతున్నాయి. సహజ అందాలకు తలమానికంగా వున్న తలకోన ఫారెస్ట్ ఏరియాలోని నిషేధిత ప్రాంతాల్లో మందుబాబులు విందులతో చిందులేస్తున్నారు. నిజానికి తలకోన ఫారెస్ట్‌ను సందర్శించాలంటే పక్కాగా అధికారుల అనుమతి తీసుకోవాలి. మద్యం సేవించడం..గుమిగూడడం వంటివి ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు. కానీ ఇటీవల కొంత కాలంలో తలకోనలో మందు పార్టీల సందడి పెరిగింది. సైట్ సీయింగ్‌తో పాటు పార్టీలు చేసుకోవచ్చంటూ కొందరు కేటుగాళ్లు సోషల్ మీడియా గ్రూపుల ద్వారా యువతకు గాలం వేస్తున్నారు. ట్రెక్కింగ్, వాటర్ ఫాల్స్‌తో పాటు మందు పార్టీలకు అనుమతి వుందని ట్రాప్ చేస్తున్నారు. నిజమేనని నమ్మి వస్తున్న యువత సదరు కేటుగాళ్ల చేతిలో మోసపోతున్నారు.తలకోన అటవీ ప్రాంతంలో పోలీసులమని బెదిరిస్తూ యువతను నిలువుదోపిడి చేస్తున్న నకిలీ పోలీసుల వ్యవహారం ఇటీవల సంచలనం రేపింది. పర్యాటకులను బెదిరిస్తూ డబ్బులు దండుకుంటున్న వైనాలు కలకలం రేపాయి. తలకోనను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే.. ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యం వల్ల తలకోనలో అసాంఘీక శక్తుల ఆగడాలు పెరిగిపోతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో తలకోనలో మందుపార్టీలపై సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.నిబంధనలకు విరుద్ధంగా ఫారెస్ట్ ఏరియాలోకి ప్రవేశించడమే కాకుండా మందు పార్టీలు చేసుకుంటున్న పలువుర్ని అదుపులోకి తీసుకున్నారు. యువకులతో పాటు వాళ్లలో ఇద్దరు యువతులు వున్నారు. పార్టీ ఆర్గనైజ్ చేసిన ముగ్గురిని గుర్తించి వారిపై కేసు నమోదు చేశారు పోలీసులు. అనుమతి లేకుండా ఫారెస్ట్‌లోకి ప్రవేశిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఫారెస్ట్ అధికారి జగన్నాథ్ సింగ్. ఇప్పటికైనా అధికారులు స్పందించి తలకోనలో అసాంఘీక శక్తుల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు స్థానికులు.

## ప్రయాణికులకు అలర్ట్.. ఆరు ప్రధాన నగరాలకు విమానాలు రద్దు..!

న్యూఢిల్లీ : పాకిస్తాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో, భారత విమానయాన సంస్థలు ప్రయాణీకులకు కీలక సూచనలు జారీ చేశాయి. భద్రతా కారణాల రీత్యా పలు విమానాలు రద్దు చేస్తున్నట్లు తెలిపింది. అలాగే, ప్రయాణీకులు చెక్ ఇన్ కోసం మూడు గంటలు ముందుగానే ఎయిర్ పోర్ట్‌కు చేరుకోవాలని ఎయిర్ ఇండియా ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది.భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నందున, దేశవ్యాప్తంగా విమానాశ్రయాలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ నేపథ్యంలో 75 నిముషాల ముందే చెక్ ఇన్ క్లోజ్ అవుతుందని ఎయిర్ ఇండియా తెలిపింది. ప్రయాణీకులు భద్రతా తనిఖీలు చెక్ ఇన్ ఫార్మాలిటీప్ పూర్తి చేసుకోవడానికి సమయానికి ముందే తమ తమ విమానాశ్రయాలకు చేరుకోవాలని ఎయిర్ ఇండియా, ఇండిగోతో పాటు స్పైస్‌జెట్ విజ్ఞప్తి చేశాయి.మే 13న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను ఎయిర్ ఇండియా రద్దు చేసింది. సోమవారం రాత్రి 11:38 గంటలకు సోషల్ మీడియా పోస్ట్‌లో ఎయిర్ ఇండియా కంపెనీ ఒక ప్రకటనలో, కొత్త పరిణామాల దృష్ట్యా, ప్రయాణికుల భద్రతను అత్యంత ప్రాధాన్యతగా పరిగణిస్తున్నామన్నారు. జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను మే 13, 2025న రద్దు చేసినట్లు తెలిపింది.తమ బృందం పరిస్థితిని చురుగ్గా పర్యవేక్షిస్తోందని ఎయిర్‌లైన్ తెలిపింది. భారత్-పాకిస్తాన్ మధ్య సైనిక వివాదం నేపథ్యంలో తాత్కాలికంగా మూసివేసిన తర్వాత సోమవారం పౌర విమానాల కోసం తిరిగి తెరిచిన విమానాశ్రయాలలో ఈ ఆరు విమానాశ్రయాలు ఉన్నాయి. అమృత్‌సర్‌లో ముందుజాగ్రత్త బ్లాక్‌అవుట్ చర్యలు అమలు చేసిన తర్వాత సోమవారం సాయంత్రం అమృత్‌సర్‌కు వెళ్లే ఇండిగో విమానం దేశ రాజధానికి తిరిగి వచ్చిందని వర్గాలు తెలిపాయి.భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, పరిస్థితి మెరుగుపడింది. విమానాశ్రయం మరోసారి కార్యకలాపాలతో సందడిగా మారింది. అయినప్పటికీ జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్సర్,




భుజ్, జామ్‌నగర్, చండీగఢ్, రాజ్‌కోట్‌లకు విమానాలు మే 13 నుండి తిరిగి ప్రారంభమవుతాయని ఎయిర్ ఇండియా ట్వీట్ చేసింది.

## 5 నెలల పసికందు మర్డర్ కేసులో వీడిన మిస్టరీ.. ఇలాంటి అమ్మ, అమ్మమ్మలు కూడా లోకంలో ఉంటారా!



పిఠాపురం : వారం రోజుల క్రితం కాకినాడలోని పిఠాపురంలో 5 నెలల పసికందును చంపి బావిలో పడేసిన ఘటన తెలిసిందే. తన పక్కలోనే బిడ్డను పడుకోబెట్టుకున్న తల్లి అర్ధరాత్రి సమయంలో బిడ్డ కనిపించడం లేదంటూ లబోదిబోమంటూ ఏడ్వసాగింది. ఇరుకుపొరుగు పోగైపోలీసులకు సమాచారం అందించడంతో తెల్లవారు జామున ఇంటి సమీపంలోని బావిలో బిడ్డ మృతదేహం లభ్యమైంది. బావికి దగ్గరలో మృతి చెందిన పసికందు అమ్మమ్మ సెల్ ఫోన్ లభ్యం కావడంతో పోలీసుల ఫోకస్ తల్లి, అమ్మమ్మల మీదకు మళ్లింది. పైగా కేసును పక్కదోవ పట్టించేందుకు వారి ఇంటి గుమ్మం దగ్గర పసుపు, కుంకుమ, నిమ్మకాయలు కనిపించడంతో క్షుద్రపూజ చేసి బిడ్డను బలిచ్చారనే తొలుత అందరూ భావించారు. అయితే అసలు సూత్రదారులు కన్నతల్లి, అమ్మమ్మలనే విషయం పోలీసుల దర్యాప్తులో బయటపడపంది. సీఐ శ్రీనివాసు, ఎస్సై మణికుమార్ సోమవారం వెల్లడించిన వివరాల ప్రకారం.రెండేళ్ల క్రితం కాకినాడ జిల్లా పిఠాపురం మండలం నరసింగపురానికి చెందిన రెండేళ్ల క్రితం తన కుమార్తె శైలజ ఇంటి నుంచి వెళ్లిపోయి సతీష్ అనే వ్యక్తిని కులాంతర వివాహం చేసుకుంది. ఆమె గర్భం దాల్చడంతో కొద్దికాలం క్రితం ఆమె కాన్పు కోసం పుట్టింటికి వచ్చింది. అనంతరం శైలజకు ఆడ బిడ్డ పుట్టింది. ఆ బిడ్డకు యశ్విత అనే పేరు పెట్టుకుని అల్లారు ముద్దుగా పెంచుకోసాగింది. ఈక్రమంలో శైలజ మనసు మార్చి తన కులస్థుడికే ఇచ్చి రెండో పెళ్లి చేయాలని తల్లిదండ్రులు భావించారు. ఇందుకు శైలజ తల్లి పసుపులేటి అన్నవరం పథకం పన్నింది. మనవరాలిని అడ్డు తొలగించేందుకు మే 6న పసికందు యశ్వితను అన్నవరం, శైలజ ఇద్దరూ కలిసి గొంతు నులిమి హత్య చేసి, అనంతరం పక్కింట్లోని బావిలో పడేసి ఏం ఎరగనట్లు అదే రోజు అర్ధరాత్రి బిడ్డ కనిపించడం లేదంటూ నానాయాగి చేశారు. క్షుద్రపూజలు జరిగినట్లు నమ్మించేందుకు ఇంటిముందు పసుపు, కుంకుమ చల్లి నిమ్మకాయలు పెట్టారు.శైలజ భర్త పెదపాటి సతీష్ పోలీసులకు అదే రోజు అర్ధరాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మరుసటిరోజు ఉదయం మృత శిశువును బావిలో గుర్తించారు. సీఐ ఆధ్వర్యంలో విచారణ చేపట్టగా అసలు సంగతి బయటపడింది. రెండో పెళ్లికి అడ్డుగా ఉందని ఐదు నెలల పసికందును అమ్మ, అమ్మమ్మ కలిసి చంపేశారన్న వార్త ఆ ఊరంతా దావానంలా వ్యాపించింది. పోలీసులు తల్లికూతుళ్లను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

## షేక్ హసీనాకు బిగ్ షాక్.. అవామి లీగ్ పార్టీని నిషేధించిన బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం పదవీచ్యుత ప్రధాన మంత్రి షేక్ హసీనా అవామీ లీగ్‌ను అధికారికంగా నిషేధించింది. రెండు రోజుల ముందు, ముహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం సవరించిన ఉగ్రవాద నిరోధక చట్టం ప్రకారం షేక్ హసీనా అవామీ లీగ్‌ను అధికారికంగా నిషేధించింది. దీని ద్వారా ఆ దేశ యుద్ధ నేరాల ట్రిబ్యునల్ విచారణ పెండింగ్‌లో ఉన్న ఉగ్రవాదంలో పాల్గొన్న సంస్థలపై చర్యలు తీసుకునేందుకు అధికారులు అనుమతించారు. ఇందుకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ ఈరోజు జారీ చేసినట్లు బంగ్లాదేశ్ హోం సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) జహంగీర్ ఆలం తెలిపారు.అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ ఆఫ్ బంగ్లాదేశ్ నోటిఫికేషన్ ప్రకారం షేక్ హసీనా అవామీ లీగ్ నాయకులు, కార్యకర్తలపై విచారణ పూర్తయ్యే వరకు ఆపార్టీతోపాటు దాని అనుబంధ సంస్థలను ఉగ్రవాద నిరోధక చట్టం 2025 కింద నిషేధించినట్లు బంగ్లాదేశ్ హోం మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. సవరించిన చట్టంలోని సెక్షన్ 18 ప్రభుత్వానికి ఏదైనా సంస్థ ఉగ్రవాదంలో పాల్గొన్నట్లు ప్రకటించే అధికారం ఇస్తుంది. అది సహేతుకమైన కారణాల ఆధారంగా



ఉగ్రవాద అనుబంధ సంస్థగా ప్రకటించే అధికారం ఇస్తుందని ఆయన అన్నారు.2009 నాటి అసలు ఉగ్రవాద నిరోధక చట్టంలో సంస్థని నిషేధించే నిబంధన లేదు. అయినప్పటికీ, అవామీ లీగ్ రిజిస్ట్రేషన్‌ను కూడా రద్దు చేసింది. భవిష్యత్ ఎన్నికలలో పోటీ చేయడానికి ఆ పార్టీని అనర్హులుగా ప్రకటించింది. ప్రభుత్వ నోటిఫికేషన్ వెలువడిన కొన్ని గంటల తర్వాత, హోం మంత్రిత్వ శాఖ బంగ్లాదేశ్ అవామీ లీగ్, దాని అనుబంధ సంస్థల కార్యకలాపాలను నిషేధించిందని బోట్ కమిషన్ కార్యదర్శి అక్తర్ అహ్మద్ తెలిపారు. ఈ క్రమంలో, అవామీ లీగ్ రిజిస్ట్రేషన్‌ను నిలిపివేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది.ఆదివారం(మే 11) రాత్రి, అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్ ఉగ్రవాద నిరోధక చట్టాన్ని సవరిస్తూ ఒక ఆర్డినెన్స్ జారీ చేశారు, చట్టం ప్రకారం విచారణ ఎదుర్కొంటున్న వ్యక్తులు, సంస్థలకు మద్దతుగా పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా కంటెంట్, బహిరంగ సభలను నిషేధిస్తున్నారు. సలహాదారుల మండలి, ప్రధాన సలహాదారు యూనస్ నేతృత్వంలోని మంత్రివర్గం, ఉగ్రవాద నిరోధక చట్టం-2009కి మార్పులను ఆమోదించిన కొన్ని గంటల తర్వాత, ఒక నిర్దిష్ట సంస్థ అన్ని కార్యకలాపాలపై నిషేధం విధించిన కొన్ని గంటల తర్వాత ఈ ఆర్డినెన్స్‌పై సంతకం చేశారు.ఖచీ హక్కుల కార్యాలయ నివేదిక ప్రకారం, జూలై 15 - ఆగస్టు 15 మధ్య దాదాపు 1,400 మంది మరణించడంతో అవామీ లీగ్ ప్రభుత్వం ఆగస్టు 5, 2024న కూలిపోయింది. వారిలో చాలామంది అవామీ లీగ్ మద్దతుదారులు పోలీసులపై ప్రతీకార చర్యలకు గురయ్యారు. 1949లో ఏర్పడిన అవామీ లీగ్, అప్పటి తూర్పు పాకిస్తాన్‌లో బెంగాలీల స్వయంప్రతిపత్తి కోసం దశాబ్దాలుగా ఉద్యమానికి నాయకత్వం వహించింది. చివరికి 1971లో విముక్తి యుద్ధానికి నాయకత్వం వహించింది.

# పాక్ సైన్యాన్ని ఎలుకలతో పోల్చి.. పవన్ కళ్యాణ్ సంచలన ట్వీట్!

అమరావతి : ఉగ్రవాదులకు అండగా ఉంటూ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ కు భారతదేశం గట్టిగా బుద్ధి చెప్పింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ పాక్ ఆక్రమిత కాశ్మీర్ తో పాటు పాకిస్తాన్లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి వంద మంది ఉగ్రవాదులను హతమార్చింది. ప్రతీకారంగా పాకిస్తాన్ దాడులకు తెగబడగా, పాక్ దాడులను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టింది.ఇక తాజాగా కాల్పుల విరమణకు కాళ్ళ బేరానికి వచ్చిన పాకిస్తాన్ తో చర్చలలో భాగంగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని చేసుకుంది. అయినప్పటికీ పాక్ చర్యలను ఒక కంట కనిపెడుతూనే ఉంది భారత్. ఇక భారతదేశం పాకిస్తాన్ పైన పూర్తిగా ఉక్కుపాదం మోపాలని చాలామంది భారతీయులు భావించారు. పాకిస్తాన్తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని చేసుకోవడాన్ని కొంతమంది విమర్శిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా శత్రుదేశంతో కాల్పుల విరమణ ఒప్పందం మంచిది కాదని, పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను తిరిగి భారత్ లోకి తీసుకునే వరకు, పాక్ పైన దాడి చేసి బుద్ధి చెప్పాల్సింది అని పలువురు తమ అభిప్రాయాలను బాహాటంగానే వెల్లడిస్తున్నారు. ఇక ఈ క్రమంలో తాజాగా ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఒక ఆసక్తికరమైన ట్వీట్ ను చేశారు.పాకిస్తాన్ సైన్యాన్ని ఎలుకలతో పోల్చారు. భారతదేశాన్ని శేషనాగు తో పోల్చారు. పాక్ వక్ర బుద్ధిని తిరువళ్ళువార్ తిరుక్కురల్ లోని ఒక పద్యంతో విమర్శించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాకిస్తాన్ ను ఎలుకతో పోల్చి తమిళ, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలలో సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. తమిళ కవి అయిన తిరువళ్ళువార్ రచించిన తిరుక్కురల్ గ్రంథంలోని పద్యాన్ని పవన్ తన ట్వీట్లో పేర్కొన్నారు.'ఎలుకలన్ని జేరి సముద్రము వలె ఘోషించినప్పటికి ఏమి హాని జరుగుతుంది? శేష నాగు ఒక్క హుంకారం చేయగానే అవన్నీ నశిస్తాయి" అంటూ పోస్ట్ చేశారు. ఆయన తన ట్వీట్ లో %o%400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థకు సంబంధించిన ఒక ఫోటోను కూడా ట్వీట్ చేశారు . అంతేకాదు ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో మన భారత రక్షణ దళాలకు కీర్తి లభించిందని పవన్ కళ్యాణ్ తన పోస్టు ద్వారా వ్యక్తం చేశారు.

## వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి బిగ్ రిలీఫ్.. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..!



అమరావతి : వైసీపీ రాజంపేట ఎంపీ పీవీ మిథున్ రెడ్డికి ఇవాళ భారీ ఊరట లభించింది. వైసీపీ హయాంలో చోటు చేసుకుందని ఆరోపిస్తున్న మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుల్లో ఒకరిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మిథున్ రెడ్డికి ఏపీ హైకోర్టు ఇప్పటికే ముందస్తు బెయిల్ కు నిరాకరించింది. ఈ నేపథ్యంలో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు.. మిథున్ రెడ్డికి ఊరటనిచ్చేలా ఆదేశాలు జారీ చేసింది.మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మిథున్ రెడ్డి గతంలో ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. దీన్ని సవాల్ చేస్తూ మిథున్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. హైకోర్టు ఈ పిటిషన్ లో ఆధారాల్ని సమగ్రంగా పరిశీలించలేదని అభిప్రాయపడింది. దీంతో మరోసారి తాజాగా మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పై విచారణ జరపాలని ఆదేశాలు ఇచ్చింది.అంతే కాదు ఈ కేసులో హైకోర్టు మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పై విచారణ జరిపి ఆదేశాలు ఇచ్చే వరకూ ఆయన్ను అరెస్టు చేయకుండా ఏపీ పోలీసుల్ని ఆదేశించింది. మద్యం కుంభకోణం కేసులో పిటిషనర్ మిథున్ రెడ్డి నేరుగా లింక్ ఉన్నట్లు కచ్చితమైన ఆధారాలు లేవని పేర్కొంది. అరెస్టు అనేది సమంజసమైన, హేతుబద్ధమైన కారణాలతోనే చేయాలని తెలిపింది. పోలీసులు ఓ కేసు నమోదు కాగానే యాంత్రికంగా అరెస్టులు చేయడం సరికాదని వెల్లడించింది. తగిన కారణం ఉంటేనే అరెస్టు చేయాలని అభిప్రాయపడింది.ఇలాంటి కేస్లో సిట్టింగ్ పార్లమెంట్ సభ్యుడి గౌరవాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. కాబట్టి హైకోర్టు ఈ కేసులో మరోసారి సమగ్రంగా విచారణ జరిపి తగు ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో హైకోర్టులో మరోసారి మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్ విచారణకు రానుంది.

## త్వరలో కౌంటర్ ప్లాన్..! సజ్జల కీలక ప్రకటన..!



అమరావతి : ఏపీలో వైసీపీ నేతలపై అంతకంతకూ పెరుగుతున్న పోలీసుల దాడులపై వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఫైర్ అయ్యారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉన్న నాయకులతో సజ్జల రామకృష్ణారెడ్డి ఇవాళ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాజాగా విడదల రజనీపై పోలీసుల దాడితో పాటు ఇతర ఘటనలపైనా చర్చించారు. అనంతరం కీలక ప్రకటన చేశారు.రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థను నీరుగారుస్తూ, రాజకీయ కక్షసాధింపులకు వినియోగిస్తున్న కూటమి ప్రభుత్వ విధానాలపై వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాజకీయ కక్షసాధింపు చర్యలు, పోలీసులను వినియోగించుకుంటున్న తీరు, దిగజారిన శాంతిభద్రతలు, తాజాగా మాజీ మంత్రి విడదల రజిని పట్ల స్థానిక సీఐ అమానుషంగా వ్యవహరించిన వైనంపై నేతలతో ఆయన చర్చించారు.రాష్ట్రంలో పోలీసులు పరిధి దాటి వ్యవహరిస్తున్న తీరుపై ఈ సందర్భంగా వైసీపీ నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుంటూ, రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థనే నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రస్తావించారు. తాజాగా మాజీ మంత్రి విడదల రజిని పట్ల పోలీస్ అధికారి వ్యవహరించిన తీరు రాష్ట్రంలో పోలీసుల ద్వారా ప్రభుత్వం చేయిస్తున్న దౌర్జన్యకాండకు నిదర్శనమని నాయకులు అభిప్రాయపడ్డారు.కూటమి ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలు, పోలీస్ యంత్రాంగాన్ని తప్పుదోవలో నడిపిస్తున్న వైనంను ప్రజలు ముందు పెట్టేందుకు వైయస్ఆర్‌సీపీ ఒక కార్యాచరణను సిద్దం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. కూటమి సర్కార్ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను నొక్కేస్తోందని, ఎవరైనా ప్రభుత్వ వైఫ్యలాలను నిలదీస్తే పోలీసులను ప్రయోగించి తప్పుడు కేసులు బనాయిస్తున్నారని సజ్జల మండిపడ్డారు. పోలీసులు సైతం కేసుల నమోదులో చట్టపరమైన నిబంధనలను పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం దారుణని సజ్జల అన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో పరిస్థితులు దిగజారిపోయాయని, డీజీపీకి ఫిర్యాదు చేసే అవకాశం కూడా ఇవ్వక పోవడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఎన్నిసార్లు డీజీపీ అపాయింట్‌మెంట్ కోరినా స్పందించ పోవడం దేనికి సంకేతమని నిలదీశారు. ఈ మొత్తం వ్యవహారంను వైయస్ఆర్‌సీపీ సీరియస్‌గా తీసుకుంటోందని, వ్యవస్థలను కాపాడేందుకు బాధ్యత గల ప్రతిపక్షంగా దీనిపై స్పందిస్తుందన్నారు.

## గేమ్ ఛేంజర్ స్కీమ్‌కు సిబిల్ స్కోర్ షాక్..!




హైదరాబాద్ : తెలంగాణలో రాజీవ్ యువ వికాసం స్కీమ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారెంటీల్లో భాగంగా గేమ్‌ఛేంజర్ పథకంపై యువతకు భరోసానిచ్చింది. సబ్సిడీ రుణాల కోసం 16 లక్షల మంది దరఖాస్తు చేస్తున్నారు.వాటి స్క్రూటిని కూడా శరవేగంగా సాగుతోంది. కానీ సడెన్ సిబిల్ నిబంధనలు దరఖాస్తుదారులను పరేషాన్ చేస్తున్నాయి. సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే.. వారి దరఖాస్తులను బ్యాంకులు తిరస్కరించే అవకాశం ఉందంటున్నారు అధికారులు. అలానే గతంలో గృహ, వ్యవసాయ, వాహన లేదా పర్సనల్ లోన్స్ తీసుకొని తిరిగి చెల్లించని వారి దరఖాస్తులను కూడా రిజెక్ట్ చేస్తారని సమాచారం.లోన్ అప్లికేషన్‌కు ముందు సిబిల్ స్కోర్‌ను తప్పనిసరిగా పరిశీలించనున్న బ్యాంకులు, దానికి సంబంధించి ఫీజు కూడా వసూలు చేయనున్నాయి. ప్రతి అప్లికేషన్‌కి రూ.100 నుంచి రూ.200 వరకు వసూలు చేసే యోచనలో కొన్ని బ్యాంకులు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని బ్యాంకులు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాయి.తక్కువ ఆదాయ వర్గాల అభ్యర్థులపై భారం పడకుండా చూడాలనే ఉద్దేశంతో బ్యాంకులు వసూలు చేసే ఫీజును మినహాయించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ అంశాన్ని ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు నివేదించనున్నారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగే అవకాశం ఉంది. తెలంగాణ వ్యాప్తంగా ఈ పథకానికి 16,25,441 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం మండల స్థాయిలో దాదాపు 90 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తయినట్టు అధికారులు తెలిపారు. తుది జాబితా ఈ నెలాఖరులో అందుబాటులోకి రానుంది. మండల అధికారులు పరిశీలించిన దరఖాస్తులను బ్యాంకులకు పంపించి అర్హుల ఎంపిక జరుగుతుంది. తుది జాబితా తయారైన తర్వాత అదే కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి అందజేస్తారు. సిబిల్ స్కోర్ తమ ఆశలకు గల్లంతు చేస్తుందా?అనే ఆందోళన వున్నా..సర్కార్ వారి మాట ప్రకారం తమకు న్యాయం జరుగుతుందనే ఆశతో ఉన్నారు అర్హులు.జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లబ్దిదారులకు రుణాల మంజూరు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. మొదటి విడతలో సుమారు 5 లక్షల మందికి ఈ పథకం ప్రయోజనం అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిని కల్పించేందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుంది. ఈ పథకం ద్వారా సొంత బిజినెస్ పెట్టాలనుకునే యవతకు ఆర్థిక సాయం చేయనున్నారు. రూ. 50 వేల నుంచి రూ. 4 లక్షల వరకు సబ్సిడీతో కూడిన లోన్స్ బ్యాంకుల ద్వారా మంజూరు చేయనున్నారు.

## చార్మినార్ వద్ద అందాల సుందరీమణులు హెరిటేజ్ వాక్.. చార్మినార్ పరిధి ట్రాఫిక్ మళ్లింపు



హైదరాబాద్ : వేదికగా జరుగుతున్న మిస్ వరల్డ్ 2025 పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మరికొన్ని రోజుల పాటు జరగనుండగా రాష్ట్రంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను చుట్టి వచ్చేస్తున్నారు ఈ వరల్డ్ బ్యూటీస్. మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా అందగత్తెల హడావుడి పెరిగింది. నిన్న నాగార్జునసాగర్ బుద్ధవనంలో సందడి చేసిన సుందరీమణులు ఇవాళ హైదరాబాద్ చార్మినార్ దగ్గర హెరిటేజ్ వాక్ చేసేందుకు రెడీ అయ్యారు. ఈ వాక్‌లో 109 దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు పాల్గొంటారు. నిజాం సంప్రదాయ వస్త్రధారణలో అలరిస్తారు. అనంతరం నిజాం రాజులు వాడిన వస్తువుల ప్రదర్శన ఉంటుంది.లాడ్ బజార్ ఇప్పుడు మరింత అందంగా కనిపిస్తోంది. దీనంతటికీ కారణం ఇక్కడికి మిస్ వరల్డ్ సుందరీమణులు రానుండటమే. సాయంత్రం.. లాడ్ బజార్ దగ్గర జరిగే హెరిటేజ్ వాక్‌లో పాల్గొనున్న వరల్డ్ బ్యూటీస్.. ఆ తర్వాత బ్యాంగిల్స్, ముజీబ్ బ్యాంగిల్స్, కన్హయ్యలాల్, మోతిలాల్ కర్వా, గోకుల్ దాస్ జరీవాల, కెఆర్ కాసత్, జాజు పెరల్స్ ఏహెచ్ జరీవాల, అఫ్జల్ మియా కర్చోబే వాలే దుకాణాల్లో షాపింగ్ చేస్తారు. చౌమహల్లా ప్యాలెస్‌లో ప్రభుత్వం ఇచ్చే వెల్కమ్ డిన్నర్‌ను ఆస్వాదించను న్నారు.హెరిటేజ్ వాక్ నేపథ్యంలో పాతబస్తీలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. మదీనా నుంచి చార్మినార్, చార్మినార్ నుంచి శాలిబండ వెళ్లే మార్గాలను మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఆంక్షలు విధించారు. ఇప్పటికే చార్మినార్ పరిసర ప్రాంతాలను బాంబు, డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు నిర్వహించారు పోలీసులు.మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా తెలంగాణకు తరలివచ్చిన ప్రపంచస్థాయి కంటెస్టెంట్స్ రేపు.. వరల్డ్ హెరిటేజ్ కట్టడం రామప్ప దేవాలయాన్ని సందర్శించనున్నారు. సుందరీమణుల రాక కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీస్థాయిలో రక్షణ చర్యలు చేపట్టింది. రామప్ప దేవాలయాన్ని సర్వాంగ సుందర్భ ంగా ముస్తాబు చేయించిన అధికారులు.. అక్కడ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అసిఫ్ మునీర్ క్షమాపణ చెప్పకపోతే, కరాచీ సముద్రం గర్భంలో కలిసిపోయేది!



న్యూఢిల్లీ : పహల్గామ్ దాడి తర్వాత, పాకిస్తాన్‌పై చర్యకు భారత్ సన్నాహాలు ప్రారంభించింది. భారతదేశంలోని త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. ఈ క్రమంలోనే భారత నావికాదళం పాకిస్తాన్‌ను సముద్రంలో చుట్టుముట్టింది. ఈ కారణంగా, పాకిస్తాన్ యుద్ధనౌకలు ఓడరేవుల చుట్టూ ఉండిపోయాయి. సముద్రం నుండి భారతదేశంపై దాడి చేయడానికి ఒక్క ప్రయత్నం కూడా జరగలేదు. బ్రహ్మోస్ అమర్చిన యుద్ధనౌకలు, యుద్ధ జెట్లతో కూడిన విమాన వాహక నౌకలు పాకిస్తాన్‌లో భారీ విధ్వంసం సృష్టించేందుకు సన్నద్ధమయ్యాయి. భారతదేశం సముద్రంలో సంసిద్ధతను, శక్తివంతమైన యుద్ధనౌక మోహరింపును చూసి పాకిస్తాన్ భయపడింది.పాకిస్తాన్ సరిహద్దుకు చాలా దగ్గరగా యుద్ధనౌకలు చేరుకున్నాయి. అవి కరాచీపై క్షిపణుల వర్షం కురిపించేందుకు సిద్ధం అయ్యాయి. పాకిస్తాన్ సరిహద్దు దగ్గర భారత యుద్ధనౌకలు, జలాంతర్గాములు దాడి చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. పాకిస్తాన్ నావికాదళం మొత్తం లక్ష్యంగా ఉంది. భారత నావికాదళం వేలు ట్రిగ్గర్ మీద ఉంది. ఆయువుపట్టు లాంటి కరాచీని టార్గెట్ చేయడంతో పాక్ గజగజ వణికిపోయింది. అయితే అనుకోని కమాండ్ నావికా దళాన్ని కంట్రోల్ చేసింది. కాల్పుల విరమణతో కాస్త వెనుకకు తగ్గాయి భారత నావి దళాలు. లేదంటే 1971 నాటి రోజులు గుర్తు చేస్తూ భారీ విధ్వంసాన్ని సృష్టించి ఉండేవని అంటున్నారు నిపుణులు.ఏప్రిల్ 23 నుండి నావికాదళ కదలిక ప్రారంభమైంది. భారత నావికాదళం పశ్చిమ కమాండ్ పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా అరేబియా సముద్రంలో తన మోహరింపును పెంచింది. కొన్ని రోజుల్లోనే, భారతదేశ విమాన వాహక నౌక పాకిస్తాన్ సరిహద్దుకు చేరుకుంది. దీనితో పాటు, భారత యుద్ధనౌకలు, జలాంతర్గాములను కూడా పాకిస్తాన్ సమీపంలో మోహరించారు. నేవీ వాటికి దగ్గరగా చేరుకునేలోపే పేలుళ్ల ప్రతిధ్వని పాకిస్తాన్‌కు చేరుకోవడం ప్రారంభించింది. ఉగ్రవాద దాడి జరిగిన 96 గంటల్లోనే, అరేబియా సముద్రంలో బహుళ ఆయుధ పరీక్షల ద్వారా యుద్ధ వ్యూహాన్ని పరీక్షించింది. నావికాదళం తన మారణాయుధాలను పరీక్షించింది.యు దాడికి నావికాదళం పూర్తిగా సిద్ధంగా ఉందని నిర్ధారించుకుంది. అన్ని యుద్ధనౌకలలో ప్రాణాంతక క్షిపణులు అమర్చి ఉన్నాయి. సముద్రం లోపల జలాంతర్గాములను కూడా మోహరించారు. కాబట్టి అవసరమైతే, అది కరాచీ నగరాన్ని నామరూపాలు లేకుండా ఖచ్చితమైన దాడికి సన్నద్ధమైంది.ఆపరేషన్ సింధూర్ ప్రణాళిక చాలా రహస్యంగా జరుగుతోంది. పాకిస్తాన్‌లో ఎప్పుడైనా విధ్వంసం సంభవించే అవకాశం ఉన్న స్థితిని సాధించాలని నావికాదళానికి ఆదేశాలు అందాయి. దీంతో పాటు, పాకిస్తాన్ నావికాదళం కూడా 24 గంటలూ పర్యవేక్షించడం ప్రారంభించింది. నావికాదళం సంసిద్ధత పాకిస్తాన్ నావికాదళం వెన్నులో వణుకు పుట్టించింది. దీంతో పాకిస్తాన్ నావికాదళం దాని స్థావరాలకే పరిమితమైంది. సముద్రం నుండి భారతదేశంపై దాడి చేయడానికి ఒక్క ప్రయత్నం కూడా జరగలేదు.ఐఎన్ఎస్ విక్రాంత్ విమాన వాహక నౌకను పాకిస్తాన్ దగ్గరగా పంపించారు. దానిపై మిగ్-29కె యుద్ధ విమానాలు మోహరించాయి. విమాన వాహక నౌకలో 2 స్క్వాడ్రన్ల %ఖు%-31 హెలికాప్టర్లు, 64 బరాక్ క్షిపణులు మోహరించాయి. అంతే కాకుండా, క్లాస్ డిస్ట్రాయర్ యుద్ధనౌకలను కూడా పాకిస్తాన్ దగ్గరగా పంపారు. వీటిలో 32 బరాక్-8 క్షిపణులు, 16 బ్రహ్మోస్ క్షిపణులు మోహరించాయి. ఇక, భారతదేశానికి చెందిన ×చీూ తల్వార్ యుద్ధనౌక కూడా పాకిస్తాన్ సమీపంలో మోహరించింది.1971 డిసెంబర్ 4న భారత నావికాదళం కరాచీలోని నావికా ప్రధాన కార్యాలయంపై దాడి చేసింది. ఈ యుద్ధంలో, మొదటిసారిగా, నౌకా విధ్వంసక క్షిపణితో దాడి జరిగింది. పాకిస్తాన్ కు చెందిన మూడు నౌకలను నావికాదళం ధ్వంసం చేసింది. మందుగుండు సామగ్రి సరఫరా నౌకలతో సహా అనేక నౌకలు ధ్వంసమయ్యాయి. ఈ సమయంలో, పాకిస్తాన్ చమురు ట్యాంకర్లు కూడా ధ్వంసమయ్యాయి. కరాచీ చమురు డిపోలో చెలరేగిన మంటలను ఏడు రోజుల పాటు ఆర్పలేకపోయారు. పాకిస్తాన్ బహుశా ఈ చరిత్ర పాఠాన్ని గుర్తుంచుకుని ఉంటుంది.పాకిస్తాన్ దుష్ప్రవర్తన ఒకటి సముద్రం నుండి బ్రహ్మోస్ క్షిపణుల వర్షానికి దారితీసి ఉండవచ్చు. యుద్ధనౌక నుండి ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణిని ఆపడం పాకిస్తాన్ కు సాధ్యం కాలేదు. ప్రతి బ్రహ్మోస్ పాకిస్తాన్ కు ప్రాణాంతకంగా మారింది. పాకిస్తాన్ ఓడరేవు, చమురు గిడ్డంగి రెండూ నాశనమై ఉండేవి. అయితే, నేవీ దాడి అవసరం లేదు. పాకిస్తాన్ సైన్యం ఇప్పటికే భారతదేశానికి లొంగిపోయి కాల్పుల విరమణ కోసం వేడుకోవడం ప్రారంభించింది. ఒక్కరోజు అలస్యం జరిగినా కరాచి నగరంలో ఆరేబియా సముద్రంలో కలిసిపోయి ఉండేదంటున్నారు నిపుణులు.

# Former Diplomat, Politicians Back Foreign Secretary Vikram Misri After He Faces Online Trolling

Foreign Secretary Vikram Misri, who faced trolling on social media in the wake of India and Pakistan reaching an understanding on May 10 to halt all military actions, received support from veteran diplomat Nirupama Menon Rao and politicians Asaduddin Owaisi and Akhilesh Yadav.Samajwadi Party chief Yadav wrote a long post on X in Hindi and said, such statements break the morale of honest officers who work day and night dedicated to the country."It is the government's responsibility to make decisions - not individual officers. Some anti-social criminal elements are openly crossing all limits of abusive language against the officer and his family, but neither the BJP government nor any of its ministers are coming forward to protect his honour and respect or discussing possible action against those who make such unwanted posts," wrote Yadav.India and Pakistan on Saturday reached an understanding to stop all firings and military actions on land, air and sea with immediate effect after four days of intense cross-border drone and missile strikes that brought the two countries teetering on the edge of a full-scale war.Making the announcement on Saturday evening, Foreign Secretary Misri said the director generals of military operations of India and Pakistan agreed on the understanding during a call on Saturday afternoon, and the next talks are scheduled at 12 noon on May 12.The announcement came shortly after US President Donald Trump in a surprise social media post claimed that the talks between the two



sides were "mediated" by the US.Former foreign secretary Nirupama Menon called the trolling of the senior diplomat "utterly shameful" and said it "crosses every line of decency""It's utterly shameful to troll Foreign Secretary Vikram Misri and his family over the India-Pakistan ceasefire announcement. A dedicated diplomat, Misri has served India with professionalism and resolve, and there is no ground whatsoever for his vilification."Doxxing his daughter and abusing his loved ones crosses every line of decency. This toxic hate must stop—stand united behind our diplomats, not tear them down. #StopTrollingMisri #SupportDiplomats #VikramMisri #IndianDiplomacy #NoToDoxxing," she posted on X.All India Majlis-e-Ittehadul Muslimeen (AIMIM) chief Owaisi also came out strongly in support of Misri on Sunday."Mr Vikram Misri is a decent, honest, hard-working diplomat working tirelessly for our nation. Our civil servants work under the executive this must be remembered & they shouldn't be blamed for the decisions taken by the executive or any political leadership running Watan E Aziz," he posted on X.

# Vice Admiral AN Pramod Says Indian Navy Was In Position To Attack Karachi




In response to the Pahalgam attack on April 22, which resulted in the tragic loss of 26 civilians, India initiated Operation Sindoor on May 7, targeting terrorist infrastructures within Pakistan and Pakistan-occupied Kashmir (POK). This operation saw the Indian Army and Air Force executing precision strikes from both air and ground, effectively dismantling key terrorist facilities in the region. Vice Admiral AN Pramod highlighted the Indian Navy's readiness to engage in combat, emphasizing its capability to strike pivotal targets, including Karachi, at any chosen moment.The Indian Navy played a critical role during Operation Sindoor, maintaining a forward deployment in the Arabian Sea. This posture ensured that Pakistan's naval forces were kept in a defensive position, largely confined to harbors or close to the coast. Vice Admiral AN Pramod, during a joint media briefing with all three military branches, shared insights into the Navy's operational readiness. He pointed out that the Navy was fully prepared and equipped to launch attacks against specific targets at sea and on land, demonstrating India's military prowess and strategic planning in countering threats.Following the attack in Pahalgam, the Indian Navy engaged in rigorous live-firing drills, weapon launch tests, and operational combat exercises in the Arabian Sea. These activities were part of a broader strategy to refine tactics and verify the readiness of crew, armament, and equipment. The Navy's statement on X revealed that these drills aimed at ensuring precision in hitting selected targets, reaffirming the armed forces' commitment to delivering "unimaginable punishment" to the attackers as promised by the Indian government.Vice Admiral AN Pramod reiterated the Indian military's stance on its response to Pakistani aggression as being measured, proportionate, non-escalatory, and responsible. This approach underscored India's commitment to maintaining a balanced and calculated response to provocations. The Navy's seamless maritime domain awareness enabled continuous monitoring of Pakistani naval units, ensuring strategic advantage and operational superiority for India.The aftermath of the Pahalgam attack saw heightened tensions between India and Pakistan, prompting India to take several retaliatory measures. These included suspending the Indus Water Treaty, downgrading diplomatic relations, revoking Pakistani nationals' visas, closing Indian airspace to Pakistani flights, halting bilateral trade, and financially and globally isolating Pakistan. These steps, combined with Operation Sindoor, showcased India's multifaceted approach to dealing with security threats and aggression from Pakistan.

# India Warns Pakistan With Operation Sindoor: 'Paap Ka Ghada Bhar Chuka'

In a significant development, senior commanders from all three branches of the Indian Armed Forces addressed a joint press conference for the second consecutive day at the National Media Centre on Monday. They shared the outcomes of "Operation Sindoor," which was launched in response to the brutal terrorist attack in Pahalgam on April 22 that killed 26 innocent civilians.The press briefing featured Air Marshal A K Bharti (Director General Air Operations), Lieutenant General Rajeev Ghai (Director General Military Operations), and Vice Admiral A N Pramod (Director General Naval Operations), who provided insights into the operation and India's strategic posture. Lieutenant General Rajeev Ghai, DG Military Operations, discussed the evolving nature of terrorism in recent years, highlighting a disturbing trend in which civilians have been the primary targets. Referring to the Pahalgam massacre as a watershed moment, he said, "Pahalgam tak paap ka ye ghada bhar chuka tha" - implying that the extent of terrorist atrocities had reached a stage where India's powerful and uncompromising response was unavoidable.Air Marshal A K Bharti, DG Air Operations, accused Pakistan's military of knowingly cooperating with terrorists, prompting India's robust response. He emphasised that, while India's goal remained to combat terrorism and its support networks, Pakistan's military intervention exacerbated the issue.Air Marshal Bharti further stated that India's air defence systems effectively foiled any attempts by Pakistan to penetrate Indian airspace. "They made



the attempt, but our air defences held firm," he said, emphasising India's aerial security system' preparation and power.Throughout the briefing, the Indian Armed Forces reaffirmed that their attacks were only directed against terrorist entities and the infrastructure that supports them, not the Pakistani military. However, because Pakistan's military chose to become involved, India was forced to reply in kind.

# Did Pakistan Blame China-Turkey For Missiles, Drones Failures Against India? Fact Checking The Claim

Amid the ongoing conflict between India and Pakistan, top Indian military commanders have confirmed that Pakistan deployed weapon systems of Chinese and Turkish origin. However, they also noted that all attempted strikes were successfully intercepted by India's robust, multi-layered air defence system - a combination of advanced and legacy platforms.The conflict, which has seen India launch retaliatory operations under Operation Sindoor, marks the first real-world combat test for China's ambitious, multi-billion-dollar military exports. Pakistan reportedly used Chinese fighter jets in a significant air engagement during the hostilities.In the wake of these events, unverified claims have circulated online alleging that Pakistan blamed China and Turkey for the underperformance of their weapons and drones against Indian defences.A fact-check reveals no official statements or credible reports supporting this claim. A



search across major news platforms and government sources yielded no evidence. These rumours appear to stem from unauthenticated social media posts and are, therefore, baseless.Meanwhile, China has categorically denied speculation that it dispatched military supplies to Pakistan during the standoff. On Monday, the People's Liberation Army Air Force rejected claims that its Y-20 transport aircraft carried arms to Pakistan, calling the reports "rumours." In a strongly worded statement posted on China's defence ministry website, it warned: "The internet is not beyond the law! Those who produce and spread military-related rumours will be held legally responsible!"China also dismissed reports that its fighter jets were involved in the attacks on India. A spokesperson from the Chinese Foreign Ministry reiterated Beijing's neutral stance, saying: "China opposes all forms of terrorism. We urge both sides to act in the larger interest of peace and stability, remain calm, exercise restraint, and avoid actions that could escalate tensions."China remains Pakistan's principal arms supplier. According to data from the Stockholm Intern ational Peace Research Institute (SIPRI), 81% of Pakistan's total arms imports between 2020 and 2024 came from China. In contrast, India sources its weaponry primarily from France and Russia, which account for 33% and 36% of imports respectively in the same period. US-origin weapons form the third-largest share at 9.6%, with India rarely importing Chinese military hardware.

# What was India's immediate reaction to Pahalgam Attack by Pakistan?



Pakistan made a huge mistake by allegedly facilitating the Pahalgam terror attack, and they are now facing the wrath of the Indian Army. In this context, this spokesperson of the Indian Navy has issued a public statement, and this is grabbing the attention all over.This statement clearly covers the facts pertaining to the immediate reaction of India after the fateful Pahalgam terror attack.Immediately after the cowardly Pakistani sponsored Pahalgam Terror Attack, the Indian Navy validated the anti-missile and anti-aircraft defence capability in a complex threat environment using a cross platform cooperative mechanism.The operation leveraged Indian Navy's comprehensive layered Fleet Air Defence mechanism, enabling quick and clear distinction between commercial, neutral and hostile aircraft or flying objects, and neutralisation of threats at extended ranges. The Carrier Battle Group with its integral Air Wing provides the first layer of this layered mechanism.The presence of our AircraftCarrier with a large number of Mig 29K fighters and Air Borne Early Warning helicopters prevented any suspicious or hostile aircraft from closing within several hundred kilometres.Our powerful CBG, with formidable offensive capability was able to operate with impunity and maintained an uncontested presence in the area of operations, compelling the Pakistani Air Elements to remain bottled up close to the coast denying any opportunity to be a threat in maritime space, the statement from the spokesman read.It is evident that India was clearly Quide with enough mutation to take on Pakistan immediately after the attack on Pahalgam

# Posters of 3 Pakistani Terrorists Behind Pahalgam Attack Put Up in J&K




Security agencies have released posters of the three Pakistani terrorists suspected to be behind the April 22 Pahalgam terror attack, which left 26 civilians dead. The posters, bearing the message "Terror Free Kashmir," have been put up across several locations in Jammu and Kashmir's Shopian district.A reward of ?20 lakh has been announced for anyone providing credible information about the wanted terrorists. Authorities have assured that the identity of informants will be kept strictly confidential.The brutal attack, in which gunmen opened fire at Baisaran meadow-about six kilometres from Pahalgam town-claimed the lives of 25 tourists and one Nepali national. It marks the deadliest terror strike in the Kashmir Valley since the 2019 Pulwama attack.The three identified terrorists, all associated with the Lashkar-e-Taiba (LeT), include Adil Hussain Thoker, a resident of Anantnag, and two Pakistani nationals: Ali Bhai alias Talha Bhai and Hashim Musa alias Suleiman.In response, India launched Operation Sindoor on May 7, targeting nine terror camps across Pakistan and Pakistan-occupied Kashmir (PoK). In retaliation, Pakistan carried out strikes on Indian military bases and civilian areas along the international border. India countered the aggression by launching precision strikes on 11 key Pakistani airbases, significantly weakening their operational capabilities.After several days of cross-border hostilities, both nations agreed to a ceasefire on May 10. However, India clarified that while military action had paused, no diplomatic-level talks would be held with Islamabad.

# PM Modi Warns Pakistan: No more blackmail and escalation!



For the first time, since the initiation of Operation Sindoor to avenge Pahalgam terror attack, prime minister Narendra Modi addressed the nation today, and he covered a wide range of topics.Body, he started his speech by saying that there will be no more mediation and trade discussions with Pakistan as long as they continue with their terrorism infrastructure."Operation Sindoor is not just a name. It is a reflection of the feelings of millions of people in the country. Operation Sindoor is an unbroken pledge of justice. Late night of 6 May and morning of 7 May, the whole world has seen this pledge turning into results." The statement from the prime minister read.The Prime Minister further added that when Indian missiles and drones attacked those sites in Pakistan, it was not just the buildings of the terrorist organisations but their courage also shook.Terrorist sites like Bhawalpur and Muridke were the universities of global terrorism. All big terrorist attacks in the world, including 9/11 or big terrorist attacks in India, are somehow or the other connected to these terrorist sites.Prime Minister Modi further confirmed that there will be no more toleration of nuclear weapon oriented blackmailing and related activities. He added that there will be no more trade discussions either with Pakistan as long as they continue to pamper terrorism and its infrastructure.It was further communicated that operation Sindhu is going to be the new normal, and this will be India's answer to any sort of terrorism activities.

# Trump Found Permanent Solution For India and Pakistan?



The President of United States, Donald Trump is known for his aggressive vocal statements and he has done something of this sort again today while speaking about the ongoing conflict between India and Pakistan.Donald Trump commented that he and his administration in the United States have found a permanent sea Fire solution for India and Pakistan. He confidently said there will be no more conflict situation between the two countries in the near future.It can be noted that Trump stated he used the trade discussions point to find common ground between India and Pakistan as both the countries agreed to the treaty set by Pakistan.On Saturday, my Administration helped broker a full and immediate ceasefire — I think a permanent one between India and Pakistan, ending a dangerous conflict of two nations with lots of nuclear weapons. We helped a lot, and we helped with the trade. I said, Come on, we are going to do a lot of trade with you guys, so let's stop it. People would have never really used trade the way I used it, Trump stated in his press conference at the White House today.Trump further added that he is very proud to let you know that the leadership of India and Pakistan was unwavering and powerful, but unwavering in both cases they really were from the standpoint of having the strength and the wisdom and fortitude to fully know and to understand the gravity of the situation.

# Two Indian Students Killed in Tragic Pennsylvania Car Crash



In a tragic incident in Pennsylvania, two Indian students met with a fatal accident that led to their untimely demise. The students, identified as Manav Patel and Saurav Prabhakar from Cleveland State University, were involved in a severe crash that resulted in their vehicle colliding with a tree and subsequently striking a bridge. This unfortunate event occurred early on a Saturday, casting a somber mood over the community.Following the accident, another individual seated in the front of the car suffered injuries and is presently receiving medical attention. The nature of their injuries and their current health status have not been disclosed, highlighting the severity of this mishap.In response to this heartbreaking incident, the Consulate General of India in New York took to social media to express their condolences and support. "Deeply saddened to learn about the unfortunate road accident in which two Indian students from Cleveland State University, Manav Patel and Saurav Prabhakar, lost their lives; Our thoughts and prayers are with their families during this difficult time. The Consulate is in touch with the families and has assured them of all possible assistance," the consulate shared in a poignant message, reflecting their commitment to supporting the bereaved families during this challenging period.As the community reels from this loss, many have joined in offering their condolences and prayers for the departed souls. The incident underscores the unpredictability of life and the importance of road safety measures to prevent such devastating accidents. The consulate's involvement provides a glimmer of hope and support to the grieving families, ensuring they are not alone during this time of mourning.










# కోహ్లీ, రోహిత్‌ల పనైపోయింది.. గవాస్కర్ సంచలన వ్యాఖ్యలు!




టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీలు 2027 వన్డే ప్రపంచకప్ ఆడలేరని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నారు. కోహ్లీ, రోహిత్‌ల పనైపోయిందని అభిప్రాయపడ్డారు. కోహ్లీ, రోహిత్‌లకు వన్డే ప్రపంచకప్ 2027 ఆడాలని ఉన్నా ప్రాక్టీకల్‌గా ఇది సాధ్యం కాదని గవాస్కర్ చెప్పారు.ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్, కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. అయితే వన్డే ఫార్మాట్‌లో కొనసాగుతామని చెప్పిన ఈ ఇద్దరూ.. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే తమ లక్ష్యమని కూడా చెప్పారు. ఫ్యాన్స్ సైతం కోహ్లీ, రోహిత్.. వన్డే ప్రపంచకప్ 2027 గెలిచి.. సగర్వంగా ఆటకు వీడ్కోలు పలకాలని అభిప్రాయపడుతున్నారు.ఈ క్రమంలోనే ఈ ఇద్దరి భవిష్యత్తు గురించి మాట్లాడిన గవాస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే ఫార్మాట్‌లో అద్భుతంగా ఆడుతారు. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు. కానీ 2027 వరల్డ్ కప్ వరకు జట్టులో కొనసాగుతారా? అంటే అవునని చెప్పలేం. ఎందుకంటే అప్పటికీ ఈ ఇద్దరిలో ఇప్పటిలానే దూకుడుగా.. నిలకడగా ఆడే సత్తా ఉంటుందా? అని సెలెక్షన్ కమిటీ ఆలోచిస్తుంది.వారిద్దరూ ఆడగలరని సెలెక్టర్లు భావిస్తే.. 2027 వన్డే ప్రపంచకప్ బరిలో నిలుస్తారు. నా వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం రోహిత్, కోహ్లీ 2027 వన్డే ప్రపంచకప్ ఆడలేరు. కానీ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తూ.. సెంచరీల మీద సెంచరీలు చేస్తే ఆ దేవుడు కూడా జట్టు నుంచి ఈ ఇద్దర్నీ తప్పించలేరు.'అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు.టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలను శుభ్‌మన్ గిల్‌కు కాకుండా జస్‌ప్రీత్ బుమ్రాకు అప్పగించాలని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. 'జస్‌ప్రీత్ బుమ్రాను కెప్టెన్‌గా నియమిస్తే.. తన పనిభారం గురించి బాగా తెలుసుకోగలడు. అలా కాకుండా మరో ఆటగాడిని కెప్టెన్‌గా నియమిస్తే.. వారు బుమ్రా నుంచి ఎక్కువ ఓవర్లు బౌలింగ్ చేయించవచ్చు. కానీ బుమ్రానే కెప్టెన్‌గా ఉంటే.. విశ్రాంతి కావాలన్నప్పుడు తీసుకుంటాడు.బుమ్రాకు అద్భుతమైన నాయకత్వ లక్షణాలు ఉన్నాయి. అతను ముందుండి జట్టును నడిపిస్తాడు. ఇతర ఆటగాళ్లపై అనవసరమైన ఒత్తిడి తీసుకురాడు. కొన్ని టెస్ట్ మ్యాచ్‌ల్లో బుమ్రా భారత జట్టును అద్భుతంగా నడిపించాడు. బుమ్రా కెప్టెన్‌గా ఉంటేనే అతనికి గాయల బెడద ఉండదు.'అని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు.

# రిటైర్మెంట్ ప్రకటించినా.. 29 శాతం పెరిగిన కోహ్లీ ఆదాయం!

ఫుట్‌బాల్ ప్రపచానికి లియోనల్ మెస్సీ ఎంత ఇష్టమో.. క్రికెట్‌కు విరాట్ కోహ్లీ అంతే అభిమానం. అతని అసాధారణ బ్యాటింగ్ నైపుణ్యాలు.. భారత జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించాయి. అతని ఆటే సచిన్ తర్వాతి స్థాయిని అందించింది. భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విరాట్ కోహ్లీకి అభిమానులున్నారు. సోషల్ మీడియా వేదికగా అతన్ని కోట్ల మంది అనుసరిసస్తారు. కోహ్లీ కోసమే క్రికెట్ మ్యాచ్‌లను చూసే వారు లక్షల్లో ఉన్నారు.గతేడాది టీ20 ప్రపంచకప్ అనంతరం విరాట్ కోహ్లీ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా తనకు ఎంతో ఇష్టమైన టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. కేవలం వన్డే ఫార్మాట్, ఐపీఎల్‌లో మాత్రమే కొనసాగనున్నాడు. 2027 వన్డే ప్రపంచకప్ ఆడటమే కోహ్లీ లక్ష్యంగా అర్థమవుతోంది. అయితే కోహ్లీ రెండు ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించినా.. అతని బ్రాండ్ వాల్యూ ఏ మాత్రం తగ్గలేదు. అంతేకాకుండా అతని ఆదాయం 29 శాతం పెరిగింది.ప్రస్తుతం విరాట్ కోహ్లీకి ఏ ప్లస్ కాంట్రాక్ట్ ఉంది. ఈ లెక్కన అతనికి ఏడాదికి రూ. 7 కోట్ల జీతం వస్తుంది. మ్యాచ్ ఫీజులు అదనం. టెస్ట్ మ్యాచ్‌కు రూ. 15 లక్షలు, వన్డే మ్యాచ్‌కు రూ. 6 లక్షలు, టీ20 మ్యాచ్‌కు రూ. 3 లక్షల మ్యాచ్ ఫీజు అందుకుంటున్నాడు.అంతేకాకుండా విరాట్ కోహ్లీ 2008 నుంచి ఐపీఎల్‌లో ఆర్‌సీబీకి ఆడుతున్నాడు. రూ. 12లక్షలతో తన ఐపీఎల్ ప్రస్థానాన్ని మొదలు పెట్టిన కోహ్లీ.. ఇప్పుడు రూ. 21 కోట్ల వేతనం అందుకుంటున్నాడు. 18 ఏళ్లలో ఐపీఎల్ ద్వారానే అతను రూ. 212 కోట్లు సంపాదించాడు. ఈ ఆదాయం కాకుండా విరాట్ కోహ్లీ అనేక కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నాడు. కొన్ని కంపెనీలను కూడా ప్రారంభించాడు.ప్రస్తుతం కోహ్లీ నెట్‌వర్త్ రూ. 1050 కోట్లుగా తెలుస్తోంది. భారత దేశంలోనే అత్యంత ధనికమైన క్రీడాకారుడు కోహ్లీ. కోహ్లీ బ్లూ స్టార్, ఎమ్ఆర్‌ఎఫ్, పూమా వంటి కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నాడు. డిజిట్ ఇన్సూరెన్స్‌తో పాటు బ్లూ ట్రైబ్, వ్రాగన్, చిసెల్ ఫిట్‌నెస్, వన్8 అనే కంపెనీలను ప్రారంభించాడు. ప్రస్తుతం రిటైర్మెంట్ ప్రకటించడంతో కోహ్లీ మరిన్ని ఉత్పత్తులతో ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. సొంతంగా కంపెనీలు కూడా ప్రారంభించవచ్చు.

# సీనియర్ భామలంతా సాలిడ్‌గా బరిలోకి!

సీనియర్ భామలంతా సాలిడ్ గా బరిలోకి దిగుతున్నారా? మళ్లీ వాళ్లందరి మధ్య పోటీ తధ్యమా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తుంది. వాళ్ల చిత్రాలు రిలీజ్ వెనకా..ముందు అయినా క్రేజీ ప్రాజెక్ట్ లతో రావడం ఆసక్తికరంగా మారింది. అందాల త్రిష 'పొన్నియన్ సెల్వన్' తో బౌన్స్ బ్యాక్ అయిన నాటి నుంచి అమ్మడు సీనియర్ హీరోలే టార్గెట్ గా పనిచేస్తుంది. వరుస చిత్రాలతో ఫుల్ బిజీగా ఉంది.ఇటీవలే 'గుడ్ బ్యాడ్ అగ్లీ'తో మరో సక్సెస్ ఖాతాలో వేసుకుంది. త్వరలో 'థగ్ లైఫ్'...'విశ్వంభర' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ రెండు సినిమాలపై అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. రెండు దశా బ్ధలుగా చెక్కు చెదరని కెరీర్ ని కొనసాగిస్తుంది. హీరోయిన్ గా మాత్రమే సినిమాలు చేస్తుంది. మధ్యలో లేడీ ఓరియేంటెడ్ కొన్ని ప్రయత్నాలు చేసి ఫలించకపోయినా? టాప్ స్టార్ అనే లీగ్ మాత్రం కోల్పోలేదు.అలాగే లేడీ సూపర్ స్టార్ రేసులో లేనట్లే కనిపిస్తుంది. కానీ అమ్మడి సినిమాలు రిలీజ్ అయ్యాయంటే విధ్వంసమే. కోలీవుడ్ కే పరిమితమై సినిమాలు చేస్తున్నా? సౌత్ అంతా తనవైపు ఉందని ఎప్పటికప్పుడు ప్రూవ్ చేస్తూనే ఉంది. చిరంజీవి తదుపరి సినిమా కోసం 18 కోట్లు తీసుకుంటుందనే ప్రచారం నయన్ రేంజ్ ని మరింత పెచింది. ఇక స్వీటీ అనుష్క 'ఘాటీ'తో గట్టిగానే ప్లాన్ చేసింది.గత సినిమా 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' అంచనాలు అందుకోకపోవడంతో'ఘాటీ'తో గొప్ప కంబ్యాక్ ఇస్తుం దని అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమాతో అనుష్క ఇమేజ్ మారుతుందని అభిమానలు నమ్మకంగా ఉన్నారు. మరోవైపు వీళ్లకన్నా జూనియర్ అయిన రష్మికా మందన్నా 'గర్ల్ ఫ్రెండ్'..'రెయిన్ బో'లాంటి లేడీ ఓరియేంటెడ్ చిత్రాలతో సత్తా చాటడానికి రెడీ అవుతోంది. తక్కువ టైమ్ లోనే టాప్ స్టార్ గా ఎదిగిన భామగా రష్మికకు పాన్ ఇండియాలో మంచి గుర్తింపు ఉంది. ఈ భామలంతా మళ్లీ ఒకే ఏడాది మళ్లీ మెరిపించడానికి రెడీ అవుతున్నారు.



# హమ్మయ్య ఆ హీరోయిన్ హిట్టు కొట్టిందోచ్..!



అందాల భామ కెతిక శర్మ ఆకాష్ పూరీ చేసిన రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అంతకుముందు డబ్ స్మాష్ వీడియోలతో సోషల్ మీడియాలో క్రేజీ ఫాలోయింగ్ ఏర్పరచుకున్న అమ్మడు తెలుగు ఆఫర్ అందుకోగానే సూపర్ అనిపించుకుంది. ఐతే రొమాంటిక్ సినిమాలో కెతిక గ్లామర్ షో మెప్పించినా సినిమా వర్క్ అవుట్ కాలేదు. ఇక ఆ తర్వాత అశ్వద్ధామ చేసినా అది తుస్సుమన్నది.హీరోయిన్ గా చేసిన సినిమాలు ఫ్లాప్ అయితే ఆ కథానాయికలకు అవకాశాలు రావడం కష్టం. కెతిక విషయంలో కూడా అదే జరిగింది. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్, సాయి ధరం తేజ్ చేసిన బ్రో సినిమాలో కూడా నటించింది కెతిక. అది కూడా అంతగా కెరీర్ కి హెల్ప్ అవ్వలేదు. ఐతే కెరీర్ డైలమాలో పడిన ఈ అమ్మడు శ్రీవిష్ణు సినిమా ఛాన్స్ అందుకుంది. సింగిల్ అంటూ వచ్చిన సినిమాతో సూపర్ హిట్ అందుకుంది.రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. సింగిల్ సినిమాలో కెతిక లుక్స్ కూడా చాలా బాగున్నాయి. అమ్మడు కాస్త స్లిమ్ గా మారినట్టుగా ఉంది. అవకాశాల కోసం తమని తాము మార్చుకునే హీరోయిన్స్ కి కచ్చితంగా టాలీవుడ్ లో మంచి ఎంకరేజ్ మెంట్ ఉంటుంది. రొమాంటిక్ సినిమాతోనే తెలుగు ఆడియన్స్ లో హాలిలిట్ ఇమేజ్ తెచ్చుకున్న కెతిక ఫైనల్ గా సింగిల్ తో సక్సెస్ రుచి చూసింది.ఈ సింగిల్ ఇచ్చిన హిట్ జోష్ తో కెతిక ఇక మీదట ఇదే సక్సెస్ ఫాం కొనసాగిస్తుందేమో చూడాలి. సినిమా కథల విషయంలో హీరోయిన్స్ అందరు చేసే తప్పులనే చేస్తూ వచ్చింది కెతిక శర్మ. కేవలం రెండు డైలాగ్స్, 3 పాటల్లో కనిపించే సినిమాలు చేసినా లెక్క పెట్టుకోవడానికి తప్ప కెరీర్ కు ఎలాంటి ఉపయోగం ఉండదు. ఐతే ఇప్పుడిప్పుడే రియాలిటీని అర్థం చేసుకుంటున్న కెతిక ఇక మీదట కథల విషయంలో జాగ్రత్త పడే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. సింగిల్ హిట్ జోష్ లో ఉన్న కెతిక ఇదే ఊపులో మరో సినిమా అవకాశం అందుకుని అది కూడా సక్సెస్ కొడితే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ కెరీర్ కి ఇబ్బంది ఉండదని ఫిక్స్ అవ్వొచ్చు.

# సమంత కోసం గురూజీ లేడీ ఓరియేంటెడ్!

సమంత హైదరాబాద్ నుంచి ముంబైకి మకాం మార్చేసిన వేళ! దర్శకుడు త్రివిక్రమ్, సామ్ తెలుగు సినిమా లు కూడా చేయాలని...హైదరాబాద్ అప్పుడప్పుడు వచ్చి వెళుండాలని కోరిన సంగతి తెలిసిందే. సమంత బాలీవుడ్ కెరీర్ పై దృష్టి పెట్టిన నేపథ్యంలో టాలీవుడ్ కి దూరమవుతుందనే ఆలోచనలో భాగంగా గురూజీ అలా వ్యాఖ్యానించారు. అయితే ఇటీవల జరిగిన %-%శుభం%-% ఈవెంట్ లో సామ్ మళ్లీ తెలుగు సినిమాలు చేస్తా నని ప్రామిస్ చేసింది.సరైన కథలు కుదరకపోవడంతోనే చేయడం లేదని వివరణ కూడా ఇచ్చింది. శక్తివంతమైన లేడీ ఓరి యేంటెడ్ కథలైతే బాగుంటుంది? అన్నట్లు సామ్ మాటల్లో బయట పడింది. ఈ నేపథ్యంలో తాజాగా సమం త కోసం గురూజీ రంగంలోకి దిగినట్లు ఫిలిం సర్కిల్స్ లో జోరుగా వినిపిస్తుంది. సమంత కోసం అదిరిపోయే లేడీ ఓరియేంటెడ్ స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నట్లు సన్నిహితుల నుంచి లీకైంది. ప్రస్తుతం గురూజీ కూడా ఖాళీ గా నే ఉన్న సంగతి తెలిసిందే.బన్నీతో ప్రాజెక్ట్ అనుకున్నా అది వాయిదా పడటంతో తదుపరి ప్రాజెక్ట్ వెంకటేష్ తో చేయాలనుకుంటున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే స్టోరీ సిద్దంగా ఉంది. వెంకటేష్ కాల్షీట్లు ఇవ్వగానే పట్టాలె క్కించా లన్నది ప్లాన్. అయితే ఈ గ్యాప్ లోనే సమంత కోసం స్టోరీ పనులు మొదలు పెడుతున్నట్లు సమాచారం. ఇప్పటి వరకూ గురూజీ లేడీ ఓరియేంటెడ్ స్క్రిప్ట్ లు కూడా ఎన్నడు రాయలేదు.కానీ సమంత కోరిక మేరకు ఆ తరహా కథల కోసం కలం పడుతున్నారు. ఇప్పటికే త్రివిక్రమ్ దర్శకత్వంలో సమంత అత్తారింటికి దారేది, సన్నాఫ్ సత్యమూర్తి, అఆ లాంటి చిత్రాల్లో నటించిన సంగతి తెలి సిందే. మూడు సినిమాలు మంచి విజయం సాధించినవే.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM